విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

ఆదివారం 24 నవంబరు 2024 8 పేజీలు

రైతుల సమస్యలు సత్వరమే పరిష్కారం

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి గుంటూరు ఎంపీ డా.పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టీనా అధ్యక్షతన ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం 15వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా పంచాయతీ అకౌంట్ లకే జమ చేయటం జరిగిందన్నారు. గత ప్రభుత్వం పంచాయతీ నిధులను దారి మళ్ళించి గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడేలా చేసిందన్నారు. ప్రాధాన్యత క్రమంలో అన్ని గ్రామాల్లో -మిగతా 2 లో ...

మున్సిపల్ కార్మికులకు

జీతాలు ఇప్పించండి

సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు

విశాలాంధ్ర-మచిలీపట్నం : మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు జీతాలు ఇప్పించాలని, ఎన్నిసార్లు అధికారుల తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, నవంబరు నెల దాటుతున్నా ఇంత వరకు జీతాలు ఇవ్వలేదని, వెంటనే జీతాలు ఇప్పించాలని సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా -మిగతా 2 లో ...

26న ఆందోళన

జయప్రదం చేయండి

ఏఐటీయూసీ గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిలుపు

విశాలాంధ్ర-పెదకాకాని : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జాతీయ రైతు సంఘాలు, కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన గుంటూరులో జరిగే ర్యాలీ, బహిరంగ సభను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకిటి అరుణ్‌కుమార్, మేడా హనుమంతరావులు పిలుపు నిచ్చారు. పెదకాకాని ఏఐటీయూసీ కార్యాలయంలో ముఖ్య నాయకుల -మిగతా 2 లో ...

తిరువూరు నియోజకవర్గానికి కృష్ణా జలాలు

సరఫరా చేయాలి

వినగడప కట్టలేరు వంతెన పునఃనిర్మించాలి : దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-తిరువూరు: తిరువూరు నియోజకవర్గానికి కృష్ణాజలాల సరఫరా కోసం పైపులైన్ పనులు వేగవంతంగా పూర్తి చేసి తాగు, సాగు నీరు అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ డిమాండ్ చేశారు. ఏ.కొండూరులో సీపీఐ ఏ. కొండూరు మండల కమిటీ విస్తృత కార్యకర్తల సమావేశం దాడి. ఆదినారాయణ -మిగతా 2 లో ...

ఓటర్ల జాబితాలో

ఫిర్యాదులు లేకుండా చూడండి

విశాలాంధ్ర-చల్లపల్లి : ఫోటో ఓటర్ల జాబితాను ఏలాంటి ఫిర్యాదులకు తావు లేకుండా తయారు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బిఎల్వోలను ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ మండల కేంద్రమైన చల్లపల్లిలో ఎస్.ఆర్.వై.ఎస్.పి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన 61,62, 63 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫోటో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా శని, ఆదివారాలలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలలో -మిగతా 2 లో ...

పల్నాడు ప్రజలకు గౌరవ సూచికగానే చీఫ్ విప్ : జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : సీఎం చంద్రబాబు ఎంతో నమ్మకంతో తనకు అప్పగించిన అసెంబ్లీలో చీఫ్‌విప్ పదవిని పల్నాడు ప్రజలు అందరికీ దక్కిన గౌరవంగానే భావిస్తానని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఈ పదవి రావడానికి అవకాశం ఇస్తూ 3వసారి భారీ ఆధిక్యంతో గెలిపించిన వినుకొండ ప్రజలకు పాదాభివందనం చేస్తున్నానని, జన్మంతా కష్టపడ్డా వారి రుణం తీర్చుకోలేనన్నారు. చంద్రబాబు అప్పగించిన బాధ్యతలు సమర్థంగా నిర్వర్తిస్తానని, కష్టపడి పనిచేసి చీఫ్ విప్ పదవితో పాటు ప్రభుత్వానికి మంచి పేరు ప్రఖ్యాతలు వచ్చేలా చేస్తామని పేర్కొన్నారు. చీఫ్ విప్ హోదాలో మొదటిసారి నియోజకవర్గంలో అడుగుపెట్టిన ఎమ్మెల్యే జీవీకి శనివారం పండగ -మిగతా 2 లో ...

ఇళ్ల స్థలాల అర్జీలకు కదిలిన ప్రజలు

సీపీఐ చేపట్టిన కార్యక్రమానికి విశేష స్పందన... 27న కలెక్టరేట్‌లో అర్జీలు ఇవ్వనున్న లబ్ధిదారులు

విశాలాంధ్ర-విజయవాడ: పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ చేపట్టిన కార్యక్రమానికి లబ్ధిదారుల నుంచి విశేష స్పందన లభిస్తుంది. నివేశ స్థలాల కోసం ప్రభుత్వానికి వ్యక్తిగత అర్జీలు ఇచ్చేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివస్తున్నారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు నగరంలోని వివిధ డివిజన్‌లో సీపీఐ నాయకత్వం ప్రజలకు దరఖాస్తులు పంపిణీ చేశారు. అర్జీలు పూర్తి చేసేందుకు అవసరమైన సహకారం అందించారు. మాజీ సీఎం జగన్ ఆధ్వర్యంలో పేదలకు పట్టణాల్లో ఇచ్చిన ఒక సెంటు స్థలం సరిపోని కారణంగా వారికి కూడా రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని -మిగతా 2 లో ...

విలేకరులు కావలెను

ఎన్టీఆర్ జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో విలేకరులుగా పని చేయుటకు అభ్యర్థులు కావలెను. కనీస విద్యార్హత ఇంటర్. స్థానిక పరిస్థితులపై కనీసం అవగాహన కలిగి ఉండాలి. తెలుగు భాషలో ప్రావీణ్యం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

జగ్గయ్యపేట, జగ్గయ్యపేట రూరల్, వత్సవాయి, పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం, మైలవరం, రెడ్డిగూడెం, వీరులపాడు, నందిగామ, జి.కొండూరు

సంప్రదించండి..

విశాలాంధ్ర దినపత్రిక

విశాలాంధ్ర ప్రధాన కార్యాలయం,
చంద్రంబిల్డింగ్స్, చుట్టుగుంట, విజయవాడ - 520004.

ఫోన్ :8886782790, e-mail: visalvja@gmail.com

(మొదటి పేజీ తరువాయి)

రైతుల సమస్యలు సత్వరమే పరిష్కారం

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించటం జరుగుతుందన్నారు. సమావేశంలో ఎజెండాకు సంబంధించి వ్యవసాయం మరియు అనుబంధ శాఖలు, విద్యాశాఖ, వైద్యారోగ్యశాఖ, జలవనరుల శాఖ తదితర అంశాలపై చర్చించారు. గుంటూరు నగరానికి శంకర్ విలాస్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు, రాజధాని ప్రాంతంలో డేటా సెంటరు, ఈఎస్ఐ, ఆయుష్ ఆసుపత్రుల మంజూరుకు కృషి చేసిన మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు జడ్పీటీసీలు తదితరులు అభినందనలు తెలిపారు. బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ మాట్లాడుతూ ధాన్యం సేకరణ కేంద్రాలు మంగళవారం లోపు ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయటం జరిగిందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ జ్యోతిబసు, ఉమ్మడి గుంటూరు జిల్లాల అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు జీతాలు ఇప్పించండి

శనివారం మునిసిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) మచిలీపట్నం బ్రాంచి ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా కలెక్టరేట్‌లోని డిఆర్ఓ కె చంద్రశేఖరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్మినెంట్ కార్మికులకు తోడు కాంట్రాక్టు కార్మికులకు కూడా ఆదివారం, పండుగ రోజులలో పూర్తి సెలవు వర్తింప చేయులని ఆయన్ను కోరారు. యూనిఫామ్, కొబ్బరి నూనె, చెప్పులు అందించాలని సుప్రీం తీర్పు ప్రకారం కనీస వేతనం ఇవ్వాలని వారు కోరారు. డీఆర్ఓ స్పందిస్తూ మీ సమస్యలను తక్షణం పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని ఆయన కార్మికులకు హామీ ఇచ్చారు. డీఆర్ఓను కలిసిన వారిలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన యర్రంశెట్టి ఈశ్వరరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సహాయ కార్యదర్శి కర్నాటి అర్జునరావు, యర్రంశెట్టి శ్రీమన్నారాయణ, కరపాటిస్వామి, భూపతి శివ, బంగారు అన్నవరం, సంఘం రెడ్డి దేవి వరప్రసాద్, గుర్రం దుర్గారావు ఉన్నారు.

26న ఆందోళన జయప్రదం చేయండి

సమావేశం శనివారం జరిగింది. జిల్లా కోశాధికారి పుప్పాల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ర్యాలీ, బహిరంగ సభకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరుణ్, హనుమంతరావు మాట్లాడుతూ 26న ఉదయం 10.30 గంటలకు శంకర్ విలాస్ సెంటర్ నుంచి మార్కెట్ సెంటర్ వరకు జరిగే కార్మిక, రైతు, ప్రజా సంఘాల ప్రదర్శనను, బహిరంగ సభను జయప్రదం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ 13 కేంద్ర కార్మిక సంఘాలు, 500 రైతు సంఘాలు సంయుక్తంగా జిల్లా కేంద్రాలలో దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలు చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా గుంటూరులో జరిగే నిరసన ర్యాలీ బహిరంగ సభకు పెద్దసంఖ్యలో రైతులు, కార్మికులు, ప్రజా సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులు, రైతులు పదేళ్ల క్రితం పెట్టిన 15 డిమాండ్లలో ఏ ఒక్క కోర్కెను మోదీ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. 26న గుంటూరులో జరిగే కార్మిక, కర్షక, ప్రజా సంఘాల ఐక్య కార్యక్రమంలో పెద్దసంఖ్యలో కార్మికులు, రైతులు, కౌలు రైతులు, ఉపాధి కూలీలు, యువకులు, విద్యార్థులు, మహిళలు, నిరుద్యోగులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పొన్నూరు ఏరియా నాయకులు శ్రీనివాసు, శ్రీనివాసరావు, వెంకట్రావు, రాజు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు నియోజకవర్గానికి కృష్ణా జలాలు సరఫరా చేయాలి

అధ్యక్షతన శనివారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శంకర్ మాట్లాడుతూ ఏ.కొండూరు పరిసర ప్రాంతాలు మొత్తం కిడ్నీ సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం దృష్టి పెట్టటం లేదని విమర్శించారు. కిడ్నీ బాధితు లకు అందవలసిన పోషకహారాన్ని ప్రభుత్వం



ముచ్చింతల వెంకటేశ్వరరావు

అందించాలని కోరారు. 108 అంబులెన్స్ సౌకర్యాన్ని కూడా అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కిడ్నీ బాధితులకు తాను ఎప్పుడు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆరు సంవత్సరాల క్రితం వరద ఉధృతతో కొట్టుకుపోయిన వినగడప కట్టలేరు వంతెన పునఃనిర్మాణ పనులను కూటమి ప్రభుత్వం త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఏ. కొండూరు మండలానికి ఫెర్రీ నుంచి కృష్ణా జలాలను త్వరితగతిన అందించేందుకు పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తిచేసి తాగునీరు సాగునీరు అందించాలన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బుట్టి రాయప్ప మాట్లాడుతూ ఏ కొండూరు మండల కిడ్నీ బాధితుల వారికి కృష్ణా జలాలు ఒక్కటే పరిష్కారం కాదని పూర్తిస్థాయిలో వారికి వైద్య సదుపాయం, పోషక ఆహారం అందించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం మేకల డేవిడ్ ఏ కొండూరు మండల కార్యదర్శి అనారోగ్య కారణంగా వారి స్థానంలో సీపీఐ ఏ కొండూరు తాత్కాలిక మండల కార్యదర్శిగా ముచ్చింతల వెంకటేశ్వరరావును సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారితోపాటు మండల కమిటీ సభ్యులుగా దాడి ఆదినారాయణ, కొలిక పోగు కృష్ణ, పమ్మి మోహన్ రావు, ఎస్‌కే. కరీముల్లా కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తిరువూరు నియోజవర్గ కార్యదర్శి ఎస్ కె నాగుల్ మీరా, వ్యవసాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల అర్జీలకు కదిలిన ప్రజలు

ఆ స్థలాల్లో రోడ్లు విద్యుత్ తాగునీరు డ్రైనేజీ పారుదల వంటి మౌలిక వసతులు ప్రభుత్వం త్వరితగతిన ప్రజలకు కల్పించాలని ఈ సందర్భంగా సీపీఐ విజయవాడ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు కోరారు. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన నాయకత్వంలో మూడు రోజులుగా పటమట రామలింగేశ్వర నగర్ ప్రాంతాల లోని 9 ,14,15,16 డివిజన్ల ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలం కొరకు ప్రభుత్వానికి సమర్పించే అర్జీ దరఖాస్తులను అందజేశారు. ఈనెల 27వ తారీఖున ఉదయం 10 గంటలకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ గారికి పేదలతో ఈ వ్యక్తిగత

అర్జీలను అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు దోనేపూడి సూరిబాబు మహిళా సమాఖ్య నగర నాయకులు లంక నాగమణి 9 14 డివిజన్ల కార్యదర్శి లంక ప్రసాద్, సైకం రాము, నడకుదుటి ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు. 49వ డివిజన్ బంక కామరాజు వీధిలో సీపీఐ కార్యదర్శి బోరా రామకృష్ణ, నాయకులు వినుకొండ శాంసన్, జీరా లజర్, గువ్వల గట్టు రాంబాబులు ఇళ్ళ స్థలం కేటాయించాలని కోరుతూ అర్జీ దారులతో దరఖాస్తులు రాయించారు. 54 డివిజన్ వించిపేట ఆరు పంపుల బావి సెంటర్‌లో డివిజన్ పార్టీ కార్యదర్శి మురుగేషన్ రాము ఆధ్వర్యంలో లబ్ధిదారులకు దరఖాస్తులు పూర్తి చేసి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు బి. డేవిడ్, రాము, ఉమామహేశ్వరరావు, షేక్ అహ్మద్, సెల్వరాజ్, జి. రవిశంకర్, లు పాల్గొనగా ,పెద్ద ఎత్తున ఇల్లు లేని నిరుపేదలు వారి పేర్లు నమోదు చేసుకున్నారు. 45 డివిజన్ జోజీ నగర్‌లో సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ, డివిజన్ సహాయ కార్యదర్శి యర్నాని జోసెఫ్, డివిజన్ నాయకులు అదిమళ్ల రత్తమ్మ , పి.సుధాకర్, ఎం. కుమార్ పేద ప్రజలకు అర్జీలు రాయటానికి సహకారం అందించారు. 53వ డివిజన్ పోరాడు వారి వీధి సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు కొట్టు రమణారావు మహిళా సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి బంక ఝాన్సీ లక్ష్మి, డివిజన్ పార్టీ సహాయ కార్యదర్శి రాయన గురునాథం, కే. కరుణ, కొట్టు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో ఫిర్యాదులు లేకుండా చూడండి

ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులపై దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నడుస్తున్న నేపథ్యంలో ఈ విషయమై జిల్లా కలెక్టర్ బూత్ స్థాయి అధికారులను ఏమి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించాక ఏమైనా దరఖాస్తు ఫారంలు 6,7,8 వచ్చాయా అని కలెక్టర్ విచారించారు. దరఖాస్తులు ఏమీ రాలేదని, చాలామంది ఓటర్లు ఎక్కువగా ఆన్లైన్లోనే దరఖాస్తులు పెట్టుకుంటున్నారని బిఎల్వోలు కలెక్టర్ కు సమాధానం చెప్పారు. అనంతరం స్వచ్ఛ సుందర చల్లపల్లిలో భాగంగా ఏర్పాటుచేసిన సామూహిక టాయిలెట్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.రోజుకు ఎంతమంది ఈ టాయిలెట్లను వినియోగించుకుంటున్నారని, ఎలా నిర్వహిస్తున్నారని కలెక్టర్ అక్కడి వాచ్ మ్యాన్ ను అడగగా రోజుకు 300 మంది దాకా వస్తుంటారని ఒక్కొక్కరి నుండి 5 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నామని ఇస్తున్నారని కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట చల్లపల్లి ఇంచార్జ్ తహసిల్దార్ శ్రీలత బిఎల్వోలు ఎం గోపాలకృష్ణ జి రాజేంద్ర ఎం డీ ఆంజనేయులు ఆర్ ఐ కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు ప్రజలకు గౌరవ సూచికగానే చీఫ్ విప్

వాతావరణంలో సంబరాల స్వాగతం లభించింది. శావల్యాపురం మండలం గంటావారిపాలెం నుంచి వినుకొండ శివయ్య స్తూపం సెంటర్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల, నరసరావుపేట ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, చదలవాడ అరవిందబాబు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, వినుకొండ నియోజకవర్గ టిడిపి పరిశీలకులు మానుకొండ శివప్రసాదరావు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి షమీంఖాన్, టౌన్ పార్టీ అధ్యక్షుడు ఆయుబ్ ఖాన్, బిజెపి జిల్లా కార్యదర్శి నిశంకర్ శ్రీనివాసరావు, తిరుమల శెట్టి బాలయ్య, మాదినేని ఆంజనేయులు, జరపాల గోవింద నాయక్, టిడిపి నాయకులు, సౌదాగర్ జానీ భాష, రాపర్ల జగ్గారావు, న్యాయవాదులు నలబోలు రామకోటేశ్వరరావు, పొట్లూరు సైదారావు, సిద్దయ్య, దాసరి కోటేశ్వరరావు, పల్ల మీసాల దాసయ్య, తదితరులు పాల్గొన్నారు. తొలుతగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సింక్రోనస్ ప్రైమరీ డ్యూయల్ క్యాన్సర్‌లకు ఏవోఐలో చికిత్స

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రొమ్ము, గర్భాశయం రెండింటినీ ప్రభావితం చేసే అరుదైన సింక్రోనస్ ప్రైమరీ డ్యూయల్ క్యాన్సర్‌తో బాధపడుతున్న 61 ఏళ్ల మహిళకు మంగళగిరిలోని అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఏవోఐ) విజయవంతంగా చికిత్స అందించింది. ఈ సంక్లిష్టమైన కేసుకు చికిత్స అందించటం కోసం డాక్టర్ ఎన్ సుబ్బారావు, డాక్టర్ కళ్యాణ్ పోలవరపు, డాక్టర్ ఎస్ మణికుమార్ నేతృత్వంలోని బృందం బహుళ అంచెల చికిత్సా విధానం అనుసరించింది. రోగికి పరీక్షలు నిర్వహించగా గర్భాశయ క్యాన్సర్ నిర్ధారణ జరిగింది. తదుపరి పరీక్షల్లో ఎడమ ఆక్సిలరీ లింఫ్ నోడ్‌లలో క్యాన్సర్ కణాలు ఉన్నట్లు వెల్లడి అయింది. ఆక్సిలరీ లింఫ్ నోడ్ బయాప్సీ ద్వారా ఆమెకు రొమ్ము, గర్భాశయం రెండింటిలోనూ క్యాన్సర్ ఉందని తేలింది. ఈ పరిస్థితిని సింక్రోనస్ డ్యూయల్ ప్రైమరీ మాలిగ్నన్సీ అంటారు. రోగి యొక్క చికిత్స ప్రణాళికలో నియో అడ్జువాంట్ కెమోథెరపీ, కణితులను కుదించడానికి టార్గెటెడ్ థెరపీ, తర్వాత గర్భాశయం, రొమ్ము కణజాలాన్ని తొలగించడానికి శస్త్రచికిత్స చేశారు. శస్త్రచికిత్స అనం తరం ఛాతికి అడ్జువెంట్ రేడియోథెరపీతో పాటు టార్గెటెడ్ థెరపీ నిర్వహించబడింది. చికిత్స ప్రోటోకాల్‌ను అను సరించి, చికిత్సను విజయవంతంగా పూర్తి చేయడం పట్ల సిటీఎస్ఐ దక్షిణాసియా సీఈఓ హరీష్ త్రివేది, ఏవోఐ ఆర్ సిఒఒ మహేంద్ర రెడ్డి హర్షం వెలిబుచ్చారు.

వలంటీర్ల వ్యవస్థను కొనసాగించాలి



విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వలంటీర్లను కొనసాగించాలని వలంటీర్లు గత ఐదు సంవత్సరాల కాలంలో తమకు అనేక సేవలు చేశారని కరోనా విపత్కర పరిస్థితులలో కుటుంబ సభ్యులు కూడా పట్టించుకోని పరిస్థితుల్లో ప్రజలకు సేవ చేశారని వలంటీర్లకు న్యాయం చేయాలని వలంటీర్ వ్యవస్థ కావాలని విజయవాడ లోని వివిధ డివిజన్‌లలో సింగ్‌నగర్, బాంబే కాలనీలో శనివారం ఆంధ్రప్రదేశ్ వలంటీర్స్ అసోసియేషన్ (ఏఐవైఎఫ్ అనుబంధం)ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ప్రజలు వలంటీర్లకు మద్దతుగా పాల్గొని నిరసన తెలిపారు. అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంకా గోవిందరాజులు మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థ లేదని మంత్రి ప్రకటించడం సిగ్గుచేటని ఎన్నికల సమయంలో వలంటీర్ల వ్యవస్థను వలంటీర్లను గత ప్రభుత్వం అన్యాయం చేసిందనే విషయం ఈ ప్రభుత్వ పెద్దలకు తెలియదా? అని నిలదీశారు. వలంటీర్లను కొనసాగిస్తూ వాళ్లకు ఉద్యోగ భద్రత కలిగిస్తూ ప్రస్తుతం ఉన్న రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయాలని కోరారు. గత ఐదు నెలలుగా బకాయిలు చెల్లించాలని , పదివేల గౌరవ వేతనం ఇచ్చేలా చర్యలు చేపట్టాలని, రాజకీయ ఒత్తిళ్లతో రాజీనామా చేసిన వలంటీర్లను మానవతా హృదయంతో కొనసాగిలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబుని కోరారు. ఈ కార్యక్రమంలో వలంటీర్ల అసోసియేషన్ నాయకులు ఆర్.మమత, పి.రాజ్ కుమార్, కె.రాజ్యలక్ష్మి,ధనలక్ష్మి, ప్రమీల స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అనుమానంతో భార్యను చంపేశాడు

విశాలాంధ్ర-కూచిపూడి : పెడసనగల్లులో భార్యపై అనుమానంతో రోకలిబండతో తలపై కొట్టి హత్య చేసి పరారైన భర్త ఉదంతం శుక్రవారం రాత్రి వెలుగు చూసింది. ఎస్ఐ ఎం. సుబ్రహ్మణ్యం సిబ్బందితో శనివారం సంఘటనా స్థలానికి వెళ్లి విచారణ నిర్వహించి కేసు నమోదు చేశారు. పెడసనగలులోని అయ్యంకి రోడ్డులో మిల్లు పరిసర ప్రాంతాలలో గల ఎస్టీ కాలనీలో హత్య జరిగినస్థలాన్ని పామర్రు సీఐ వి సుభకర్ పరిశీలించి వివరాలు సేకరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆ గ్రామంలో ఎస్టి కులానికి (యానాది)చెందిన తుపాకుల శివపార్వతి(32) కూచిపూడి లోని మొవ్వ రోడ్డులో గుడిసె కిషోర్‌కు చెందిన బిర్యాని హోటల్లో పనిచేస్తోంది. భర్త అశోక్ పామర్రు మండలం పరిశేపల్లిలో ఒక రైతు వద్ద పని చేస్తున్నాడు. 15 ఏళ్ల క్రితం పెళ్లయిన వీరిద్దరికీ ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరిద్దరికీ కూడా రెండో వివాహమే. భార్యపై అనుమానం పెంచుకున్న భర్త అశోక్ అర్ధరాత్రి పెడసన గల్లులో ఇంటి వద్ద నిద్రపోతున్న ఆమెను రోకలి బండతో తలపై కొట్ట డంతో అక్కడికక్కడే చనిపోయింది. ముద్దాయి భర్త అశోక్ పరారీలో ఉన్నాడు.కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు పంచనామా నిర్వహించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

26న కలెక్టరేట్ ఎదుట ధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గన్నవరం : ఈ నెల 26 న కలెక్టరేట్ వద్ద ధర్నాను చేయప్రదం చెయ్యండి అని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరవు కోరారు. శనివారం సీపియం కార్యాలయంలో గన్నవరం మండలం కౌలు రైతు సంఘం కార్యదర్శి సురగాని సాంబశివరావు అధ్యక్షతన ప్రజాసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరవు మాట్లాపుడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని ఆరోపించారు. వ్యవసాయ రంగానికి స్వామినాథన్ కమిషన్ అమలు చేయాలని డిమెండ్ చేశారు.కౌలు చట్టంలో భూ యాజమాన్యం సంతకం నిబంధనలు తొలగించాలి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ విరమించల్లి.26న జరిగే ధర్నాను చేయప్రదం చెయ్యాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కె వెంకటేశ్వరవు, కార్యదర్శి మలంపల్లి ఆంజనేయులు కౌలు రైతు సంఘం టి లక్ష్మణస్వామి.తతబ్బాయి,దాసు మిరపనాగేశ్వరవు,పిల్లి మహేష్, సీపీఐ నాయకులు చాంగంటిపాటి వెంకటేశ్వరవు, కట్టవరపు విజయరావు తదితరులు పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీ- ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర-కంచికచర్ల: పరిటాల గ్రామం నుండి హైవే మీద వెళ్ళు రోడ్డులో ఆశ్రమం వద్ద రెండు మోటార్ సైకిల్లు ఢీకొనగా ఇరువురికి గాయాలయ్యాయి. ముందు వెళు న్న మోటార్ సైకిల్ ను వెనక వెళ్తున్న మోటార్ సైకిల్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. గాయాలైన ఇరువురిని నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై స్థానిక పోలీసులు విచారణ జరుపుతున్నారు.

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి : జేసీ

విశాలాంధ్ర-ఘంటసాల: మండల పరిధిలోని లంకపల్లి గ్రామంలో 44వ పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక ఓటర్ శిబిరాన్ని జెసి గీతాంజలి శర్మ శనివారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు. కొత్త ఓట్లు నమోదు, మృతి చెందిన వారి ఓట్ల తొలగింపు, ఇతర ఓటర్ల జాబితాను పరిశీలించారు. మండలంలో ధాన్యం సేకరణ పై తహసీల్దార్ సిల్దార్ బి.విజయప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, బిఎల్వోలు పాల్గొన్నారు.

26న ర్యాలీ సభను జయప్రదం చేయాలి : లింగం ఫిలిప్

విశాలాంధ్రబ్యూరో,మచిలీపట్నం : కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శంఖా రావాన్ని పూరించాలని అఖిలపక్ష కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా నవంబర్ 26 మంగళవారం జరిగే ర్యాలీని సభను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి లింగం ఫిలిప్ పిలుపునిచ్చారు. శనివారం సి ఐ టి యు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నదని,చివరకు 32 మంది ప్రాణత్యాగాల వల్ల వచ్చిన విశాఖ ఉక్కు కర్మాగారం కూడా ప్రైవేట్ పరం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఆరుగాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధరకు సమగ్ర చట్టం తేవాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు పరచాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, వివిధ స్కీములలో పనిచేస్తున్న ఆశ,అంగన్వాడి వర్కర్లు, మధ్యాహ్న భోజనపథకంలో పనిచేస్తున్న కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ,ఉద్యోగ విరమణ బెనిఫిట్ కల్పించాలని, సుప్రీంకోర్టు ఆదేశానుసారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే డిమాండ్లతో ఈనెల 26వ తేదీన ఉదయం 10 గంటలకు బస్టాండ్ సెంటర్ నుండి కోనేరు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన సభ ఏర్పాటు చేస్తారని, అన్ని సంఘాల కార్మికులు, రైతు కూలీలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ జయరావు, పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు టి చంద్రపాల్, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ నాయకులు దేవేంద్ర, ఐఎన్టియుసి నాయకులు అబ్దుల్ మతిన్, బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి కె.వి గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

నరసాయమ్మ మృతి దేశానికి తీరని లోటు

-సంస్మరణ సభలో సత్యానంద యాజి నివాళి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): స్వాతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన స్వాతంత్ర సమరయోధురాలు రాంపిళ్ల నరసాయమ్మ మృతి దేశానికి తీరని లోటు అని స్వాతంత్ర్య సమరయోధుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి సత్యానంద యాజి నివాళులర్పించారు. శనివారం దివంగత నరసాయమ్మ సంస్మరణ సభ విజయవాడ పాల ఫ్యాక్టరీ వద్ద ఉన్న ఆమె స్వగృహం వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఢిల్లీ నుంచి వచ్చిన సత్యానంద యాజి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే ఈ సందర్భంగా ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన “ఉక్కు మహిళ నరసాయమ్మ” పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సత్యానంద యాజి మాట్లాడుతూ నరసాయమ్మ మృతితో దేశం యొక్క గొప్ప సమరయోధురాలిని కోల్పోయిందని నివాళులర్పించారు. నరసాయమ్మ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం జాతీయ కార్యదర్శి రాంపిళ్ల జయప్రకాష్ మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధి కోసం నరసాయమ్మ తన వంతు కృషి చేశారని చెప్పారు. కేంద్ర హెూం మంత్రిత్వ శాఖలో స్వాతంత్ర సమరయోధుల సమస్యల పరిష్కారం కోసం నరసాయమ్మ కృషి చేశారని, ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి తీసుకువెళ్లి స్వాతంత్ర సమరయోధులకు 26 వేల రూపాయల పెన్షన్ వచ్చేలా కృషి చేశారని వివరించారు. ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య అనంతరం కూడా గోవా దీవుల విముక్తి పోరాటంలో నరసాయమ్మను జైలులో నిర్బంధించారని, ఆ సమయంలోనే ఆమె రాంపిళ్ల జయప్రకాష్ కు జన్మనిచ్చారని చెప్పారు. ఆమె జీవితం ఆదర్శప్రాయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ ,రాంపిళ్ల గౌరీ శివశంకర్, కృష్ణాజిల్లా సీనియర్ సిటిజన్స్ సంఘం జనరల్ సెక్రెటరీ మోత్కూరి వెంకటేశ్వరరావు, ఖమ్మం కు చెందిన సమరయోధులు వెంకటేశ్వరరావు, స్వాతంత్ర సమరయోధుల వారసులసంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన ఈగల మల్లేశం, పంజాబ్ కు చెందిన ప్రిన్స్,ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ డైరెక్టర్లు తమ్మిన సోనియా, బైపిళ్ల చాముండేశ్వరి దేవి, తమ్మిన హనుమ, సయ్యద్ అప్పలస్వామి కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ లు రామయ్య , పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

HINDUJA LEYLAND FINANCE

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్ : 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015, తమిళనాడు, ఇండియా. www.hindujahousingfinanace.com

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధనలు 9(5), మరియు 9(1) కింద రుణగ్రహీతకు స్థిర ఆస్తి అమ్మకపు నోటీసు

తేదీ: 23-11-2024

టు,

1.శ్రీ నహేమ్య విరూపాక్షం తండ్రి శ్రీ విరూపాక్షం రామమూర్తి (రుణగ్రహీత) 2.శ్రీమతి నస్రిన్ విరూపాక్షం, భర్త నహేమ్య విరూపాక్షం (సహ-రుణగ్రహీత) ఆర్/ఓ. డి.నం.6/77, ముదినేపల్లి, గుడివాడ రోడ్డు, కృష్ణా జిల్లా, ఏపి-521325

విషయం: సర్ఫేశీ చట్టం, 2002 కింద హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ ద్వారా హామీగా పెట్టిన ఆస్తి విక్రయం

రిఫరెన్స్: రుణ ఖాతా నం. AP/VWD/BENZ/A000000154

డియర్ మేడమ్(లు)/ సర్(లు),

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట సెక్యూరిటైజేషన్ చట్టం చదివేది) కింద రూపొందించబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల యొక్క రూల్ 2(ఎ) ప్రకారం 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై - 600 015, తమిళనాడు, ఇండియా వద్ద కార్పొరేట్ కార్యాలయం మరియు 54-20-10/1ఎ, ఫ్లాట్ నెం: 43, 3వ అంతస్తు, ఎస్‌బీఐ బ్యాంక్ ఎదురుగా, మెయిన్ రోడ్, గురునానక్ కాలనీ, విజయవాడ, పిన్- 520 008 నందు బ్రాంచ్ కార్యాలయం కలిగియున్న ఎం/ఎస్. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై సెక్యూర్డ్ క్రెడిటార్‌గా పేర్కొనేది) అధీకృత అధికారిగా నేను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు,2002 యొక్క నియమాలు 8(5) మరియు 9(1) ప్రకారం మీకు ఈ నోటీసును జారీ చేడమైనది. అదే క్రింది విధంగా ఉంది:-

1.సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (సర్ఫేశీ చట్టం) మరియు దాని కింద రూపొందించబడిన నిబంధనల కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి మీకు పంపిన నోటీసులో ప్రస్తావించిన విధంగా స్థిర ఆస్తి(హామీగాపెట్టిన ఆస్తి)కి సంబంధించి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సర్ఫేశీ చట్టం) మరియు దాని కింద పొందుపరచిన నిబంధనల కింద సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు సంక్రమించిన అధికారాలను వినియోగించి హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్) ద్వారా తేదీ: 25-02-2023న రోజువారీ వార్తాపత్రికలు అంటే ‘ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ & ప్రజాశక్తి’లో ప్రచురించిన జారీ చేసిన 25-02-2023 నాటి స్వాధీనత నోటీసును మరియు హామీగా పెట్టిన ఆస్తి వద్ద స్పష్టమైన ప్రదేశంలో అతికించిన నోటీసు ను దయచేసి చదువగలరు. 10-11-2023 న కోర్టు నియమించిన రిసీవర్ ద్వారా ఆస్తి భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోబడింది.

2. ఈ రోజు వరకు, మీరు మీ బకాయిలను పూర్తిగా హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ కి చెల్లింపు చేయనందున సర్ఫేశీ చట్టం మరియు దానికింద రూపొందించిన నిబంధనల ప్రకారం హామీగా పెట్టిన ఆస్తిలో దిగువ పేర్కొన్న భాగాన్ని విక్రయించాలని హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ ప్రతిపాదిస్తోంది. హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ హామీగాపెట్టిన ఆస్తిని బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని భావిస్తోంది. హామీగా పెట్టిన ఆస్తి అత్యధిక బిడ్/కొనుగోలు ధరను అందించే ఉద్దేశిత కొనుగోలుదారులలో ఒకరికి విక్రయించబడుతుంది. ఇది * నిర్ణయించిన రిజర్వ్ ధర **రూ.12,70,000/- (పన్నెండు లక్షల డెబ్బైవేల రూపాయలు మాత్రమే)** కంటే తక్కువగా ఉండదు. **సీలువేసినబిడ్/ఆఫర్‌ను సమర్పించడానికి చివరి తేదీ: 11-12-2024** మరియు **వేలం తేదీ: 12-12-2024.** వేలం నోటీసు **తేదీ: 24-11-2024**న రెండు రోజువారీ వార్తాపత్రికలలో అంటే వరుసగా ‘ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్’ మరియు ‘విశాలాంధ్ర’లో ప్రచురించబడింది.

3. మీరు పొందిన రుణానికి సంబంధించి రుణ ఒప్పందం మరియు ఇతర పత్రాలలో పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం **19-11-2024 నాటికి రూ.49,73,484/- (నలభై తొమ్మిది లక్షల డెబ్బై మూడు వేల నాలుగు వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే)** లను తదుపరి వడ్డీ పీనల్ వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి ఈ నోటీసు వచ్చిన 15 రోజులలోపు చెల్లించడంలో విఫలమయినట్లయితే ఈ క్రింద పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి వేలం/ప్రైవేట్ ఒప్పందంలో విక్రయించబడుతుందని మేము మీకు నోటీసు ఇవ్వడమైనది. ఇంతకుముందు కూడా వేలం నిర్వహించబడినప్పటికీ రిజర్వ్ ధరకు సమానమైన బిడ్ రాలేదు. నిర్ణీత గడువులోగా మీరు మొత్తం బకాయిలను చెల్లించనట్లయితే మీకు తదుపరి ఎలాంటి నోటీసు ఇవ్వబడదు మరియు దిగువ పేర్కొన్న హామీగాపెట్టిన ఆస్తి ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయించబడుతుంది. హామీగాపెట్టిన ఆస్తి విక్రయించగా వచ్చిన ఆదాయాన్ని సర్దుబాటు చేసిన తర్వాత హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ కి మీరు చెల్లించాల్సిన రుణం మొత్తంలో ఏదైనా మిగిలి ఉంటే... అది మీ నుండి వసూలు చేయబడుతుందని గమనించగలరు.

స్థిర ఆస్తి యొక్క వివరాలు (హామీగా పెట్టిన ఆస్తి) :

కృష్ణా జిల్లా, విజయవాడ (ఈస్ట్), గుణదల ఎస్.ఆర్.ఓ పరిధిలో నిడమానూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీలో ఉన్న ఫ్లాట్ నం.1, దగ్గరి డోర్ నం.7-145, ఆర్.ఎస్.నం: 190/10లో మొత్తం 209.4 చదరపు గజాలు లేదా 175.0 చదరపు మీటర్ల విస్తీర్ణంలో “నాగసాయి రెసిడెన్సీ” పేరుతో నిర్మించిన గ్రూప్ హౌస్‌లో 26.0 చదరపు గజాలు లేదా 21.73 చదరపు మీటర్ల అవిభాజ్య భూమివాటా. హద్దులు: తూర్పు: బత్తుల కోటేశ్వరరావు ఆస్తి, దక్షిణం: యెర్రు బేబీ సరోజినీ ఆస్తి, పడమర: కొండేటి హరిబాబు మరియు ఇతరుల ద్వారా పంచాయతీకి బహుమతిగా ఇచ్చిన దారి స్థలం.ఉత్తరం: షేక్ రెహమాన్ యొక్క ఆస్తి. షెడ్యూల్-2: ఫ్లాట్ నం.1, పై షెడ్యూలు ఆస్తిలో అన్ని సదుపాయాలు, అనుభవహక్కులతో 90 ఎస్ఎఫ్‌టి ఉమ్మడి ఏరియా మరియు 80ఎస్ఎఫ్‌టి కారు పార్కింగ్‌తో 645 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో “నాగసాయి రెసిడెన్సీ” లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నం.1 హద్దులు: తూర్పు: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఫ్లాట్ నం.2.

మీ విశ్వాసపాత్రుడు,

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

(అధీకృత అధికారి)

HINDUJA HOUSING FINANCE

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: **167-169, 2వ** అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-**600 015,**

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

రీజినల్ కార్యాలయం: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం.54-20-10/1ఎ, ఫ్లాట్ నం: 43, 3వ అంతస్తు, ఎస్బీఐ బ్యాంక్ ఎదుట, మెయిన్‌రోడ్డు, గురునానక్ కాలనీ, విజయవాడ-520 008.

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా.. **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (యాక్ట్ నం.54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో ప్రస్తావించిన బకాయి మొత్తాన్ని సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు పిలుపు విస్తూ అధీకృత అధికారి ద్వారా డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత/లు/హామీదారు/లు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13 లోని ఉప సెక్షన్ (4) కింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తులను దిగువ సంతకందారు **భౌతికంగా స్వాధీనం** చేసుకున్నట్లు రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

వ. సం.	అప్లికేషన్ సం./రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు , చిరునామా	డిమాండ్ నోటీసు తేదీ & బాకీ మొత్తం	ఈ తేదీ నాటికి మొత్తం బకాయి	భౌతిక స్వాధీనత తేదీ
1	**1. శ్రీ మల్లేశ్వరరావు దార్ల.... రుణగ్రహీత, 2. శ్రీమతి నాగలక్ష్మి దార్ల....సహ-రుణగ్రహీత** ఇద్దరి నివాసం: ఆర్/ఓ.. డోర్ నం: 11-92/126, హృదయ్ కాలనీ, వాగు కాలనీ, నున్న, విజయవాడ, కృష్ణాజిల్లా-ఆంధ్రప్రదేశ్-521212 **లోన్ అకౌంట్ నం. : AP/VWD/VJDA/A000000460.**	**08.01.2024 రూ.23,94,045/-**	**28-05-2024 రూ.25,18,923/-**	**22.11.2024**
	ఆస్తి వివరాలు : అన్ని అనుభవ హక్కులతో కృష్ణాజిల్లా , విజయవాడ వెస్ట్ రిజిస్ట్రేషన్ జిల్లా, నున్న సబ్-జిల్లా, విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామం, నున్న గ్రామ పంచాయతీ ఏరియా, ఫ్లాట్ నం.10, ఆర్‌ఎస్. నం.359/1లో అసెస్మెంట్ నం.4276, డోర్ నం.11-92/126, ఆర్‌సిసి భవనంతో 169.4 చదరపు గజాలు లేదా 141.64 చదరపు మీటర్ల విస్తీర్ణం. హద్దులు: తూర్పు: కొంత విస్తీర్ణం కాలువ మరియు కొంత విస్తీర్ణం 12 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నం.4,5,6 స్థలం, ఉత్తరం: 30 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నం.9 యొక్క స్థలం.			
	ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని, ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు పైన పేర్కొన్న బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీకి గాను హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ " చార్జికి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.			

ప్రదేశము :విజయాడ, తేదీ : 24-నవంబరు, 2024 సం/-అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

'ఎన్టీఆర్ స్టేడియం' ఎన్నికల్లో యలవర్తి ప్యానల్ ఏకగ్రీవం

ఉపాధ్యక్షుడిగా యలవర్తి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-గుడివాడ : నందమూరి తారక రామ రావు క్రీడా ప్రాంగణం (స్టేడియం) కమిటీకి జరిగిన ఎన్నికల్లో యలవర్తి శ్రీనివాసరావు ప్యానల్ ఏకగ్రీవంగా ఎన్నికైంది. శనివారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నూతన కమిటీకి ఆర్డీఓ బాలసుబ్రహ్మణ్యం అధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావులు బలపర్చిన మాజీ మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ప్యానల్ 14 మంది పోటీల్లో నిలచించారు. వీరిపై పోటికి వేరే ప్యానల్ ఎవరు నిలబడక పోవడంతో ఎన్నికల అధికారి, స్టేడియం కమిటీ



కార్యదర్శి, ఆర్డీవో బాలసుబ్రహ్మణం ఎన్నికల్లో యలవర్తి ప్యానల్ కమిటీ ఉపాధ్యక్షుడిగా యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శిగా కిలారపు రంగప్రసాద్‌తో పాటు 12 మంది ఎగ్జిక్యుటివ్ సభ్యులను ఏకగ్రీవం అయినట్లు ప్రకటించారు.

ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వర రావులు సభ్యులను సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో మాదిరి ఎన్టీఆర్ స్టేడియంలో క్యాలండర్ ప్రకరం జాతీయ, అంతర్ జాతీయ క్రీడాలను నిర్వహిస్తామన్నారు. తొలుత ఆర్డీవో నూతన కమిటి సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. పట్టణానికి చెందిన పలువురు నూతన కమిటిని అభినందిచారు.

పోలింగ్ కేంద్రాల్లో తనిఖీలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలంలో రెండు రోజులు పాటు ఓట్లు చేర్పులు మార్పులుతొలగింపులకోసం నిర్వహించే ప్రత్యేక శిబిరాలలో భాగంగా శనివారం కొన్ని పోలింగ్ కేంద్రాల్లో నామమాత్రపు స్పందన కనబడింది. తహసిల్దార్ కే మస్తాన్, ఆర్ ఐ ఏ.విజయదుర్గలు నిడుమోలు, అవురు పూడి, అయ్యంకి, పెదసనగల్లు, భట్ల పెనుమర్రు, కూచిపూడి కేంద్రాలను పరిశీలించి పోలింగ్ కేంద్ర అధికారుల నుంచి వివరాలు సేకరించారు. సీనియర్ అసిస్టెంట్ లంకే రామ్మోహన రావు మొవ్వ, గూడపాడు, పెదపూడి, యద్దనపూడి గ్రామాలలో గల పోలింగ్.కేంద్రాలను పరిశీలించి బిఎల్ఓల నుంచి నమోదు కార్యక్రమం పై ఆరా తీశారు, డిప్యూటీ తాసిల్దార్ సిహెచ్ రఘురాం భట్లపెనుమర్రు, కూచిపూడి,, పెదసనగల్లు గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి నట్లుతెలిపారు.కాగా ఆదివారం కూడా నిర్వహించే శిబిరాన్ని వినియోగించుకోవాలన్నారు. అయ్యంకి ఎంపీ ఎలిమెంటరీ పాఠశాలలో శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని తహసిల్దార్ కే మస్తాన్ పరిశీలించారు. శనివారం పంపిణీ చేసే మెను స్వీట్ పొంగలి, పుదీనా రైస్, సాంబార్, రాగి జావ లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయురాలు ఒడుగు నాంచారమ్మ కు, వంట ఏజెన్సీ నిర్వాహకులకు పలు సూచనలు ఇచ్చి పిల్లలకు అందించే ఆహారాన్ని నాణ్యత తగ్గకుండా పంపిణీ చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని అమలు చేయాలని ఆదేశించారు.

ఓటర్లు క్యాంప్ సద్వినియోగం చేసుకోండి

చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవటానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపులో ప్రజలు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ అన్నారు. స్థానిక మాంటిసోరి మహిళా కళాశాల, బిషప్ హజరయ్య పాఠశాలలోని పోలింగ్ బూతులను జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా.నిధిమీనా, సెంట్రల్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్, కమిషనర్ ధ్యానచంద్ర, ఈస్ట్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ చైతన్యకుమార్‌తో కలిసి శనివారం పర్యటించిన ఆయన అక్కడ జరుగుతున్న ఓటర్ నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన ఎలక్ట్రోరల్ అధికారి సూచనలు, ఉత్తర్వుల ప్రకారం 9, 10, 23, 24 తేదీల్లో సంబంధిత పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటర్లకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నిధిమీన, సెంట్రల్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, కమీషనర్ ధ్యానచంద్ర, ఈస్ట్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ చైతన్య, సీపీ ప్రసాద్, ఎస్ఈ సత్యకుమారి, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు, తాసిల్దార్లు, బూతు లెవెల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణలో డ్రోన్ సర్వేలెన్స్

నగరంలో పారిశుధ్య నిర్వహణలో డ్రోన్ సర్వేలెన్సు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా.సురేష్‌బాబు తెలిపారు. నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న డ్రోన్ సర్వేలెన్సులో భాగంగా శనివారం స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పారిశుధ్య సిబ్బందితో సీఎంవోహెచ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి సచివాలయం పరిధిలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపర్చేందుకు డ్రోన్ సర్వేలెన్స్ ద్వారా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు దోమల ఇబ్బంది కలగకుండా, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ నగర అభివృద్ధికి అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ రామకోటేశ్వరరావు, డాక్టర్ బాబు శ్రీనివాసరావు, డ్రోన్ పర్యవేక్షణ బృందం, శానిటరీ సూపర్వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు, సెక్రటరీలు పాల్గొన్నారు.

శ్రీపృథ్వీశ్వరాలయంలో కలెక్టర్, జిల్లా అధికారులు

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండలం నడకుదురులోని మహిమాన్విత శైవ క్షేత్రంలోని శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీపృథ్వీశ్వరస్వామి వారి ఆలయాన్ని శనివారం జిల్లా అధికారులు దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ డికె.బాలాజీ, జేసీ గీతాంజలి శర్మ, ఐఆర్ఎస్ అధికారి కుమార్ సౌరబ్, డీఆర్వో కె.చంద్రశేఖరరావు, ఆర్డీవో కె.స్వాతి తదితరులు స్వామివారిని, అమ్మవారిని, పాటలీవనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పాటలీవనంలో ప్రతిష్టించిన అష్టాదశ శక్తిపీఠాలు, ద్వాదశ జ్యోతిర్లింగాల నమూనా దేవతామూర్తులను దర్శించుకున్నారు. ఆలయ ఈవో యార్లగడ్డ వాసు కలెక్టర్, జేసీలను ఆలయ మర్యాదలతో సత్కరించగా, ఆలయ అర్చక బృందం వేదమంత్రోచ్ఛరణలతో అధికారులకు స్వాగతం పలికారు. ఆలయ విశిష్టతను జిల్లా అధికారులకు తెలియచేశారు. అనంతరం రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు ఏర్పాటుచేసిన కార్తీక వనసమారాధన కార్యక్రమంలో కలెక్టర్, జేసీ, డీఆర్వో ప్రభృతులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం : ఐజి అశోక్

విశాలాంధ్ర-పెడన : సైబర్ నేరాలపై జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏలూరు రెంజ్ ఐ జి అశోక్ కుమార్ అన్నారు. వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లాలో పర్యటించిన ఐ జి అశోక్ కుమార్ శనివారం పెడన పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఐజి కి జిల్లా ఎస్పీ గంగాధర్‌రావు ఆహ్వానించారు. అనంతరం పోలీస్ సిబ్బంది ఐ జి అశోక్ కుమార్, ఎస్పీ గంగాధర్‌రావుకు గౌరవవందనం సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఐజి మాట్లాడుతూ పెడనలో ఎటువంటి లా అండ్ ఆర్డర్ ప్రాబ్లెమ్ లేదని అన్నారు. వినాయక చవితి, బక్రీద్ పండుగల సందర్భంగా జరిగిన ఘటనలు తప్ప ఇంకేటువంటి అవాంఛనీయ ఘటనలు పెడనలో చోటు చేసుకోలేదని ఐజి తెలిపారు. ఆ ఘటనలను సైతం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చాకచక్యంగా పరిష్కరించారు అన్నారు. ఈ తనిఖీల్లో బందరు రూరల్ డీఎస్పీ, సీఐ మరియు బంటుమిల్లి, గూడూరు ఎస్ఐలు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల ఫీడర్ -2 కింద ఉన్న ఏరియా పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం, జుజ్జురు రోడ్డు, గొట్టు ముక్కల రోడ్డు, సొసైటీ రోడ్, హనుమాన్ పేట, వసంత కాలనీ,ఇందిర కాలనీ, డివిఆర్ కాలనీ, పొన్నవరం పరిధి లో కరెంటు లైన్ లు మరమ్మతులతో ఆదివారం ఉదయం 07:00 నుంచి మధ్యాహ్నం 12:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని కంచికచర్ల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు.

సేవా సుగంధాలు వ్యాప్తి : ఎమ్మెల్యే మండలి

విశాలాంధ్ర-ఘంటసాల: లంకపల్లిలో పుట్టపర్తి సత్యసాయిబాబా జయంతి సందర్భంగా లంకపల్లిలో నూతన సత్యసాయి బాబా మందిరాన్ని స్థానిక శాసనసభ్యులు బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. సత్యసాయి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో శ్రీనివాస్ గురూజీ, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, పరిశే చలపతి, నాయకులు, భక్తులు, గురూజీ శిష్యులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి పనులు ప్రారంభం: కలపాల

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి పనులు ప్రారంభించినట్టు తెలుగుదేశం పార్టీ పార్లమెంటు నియోజకవర్గ నాయకులు కలపాల కిషోర్ శనివారం అన్నారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి పనులలో భాగంగా పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ చౌదరి ఆధ్వర్యంలో నాగపురం, మహేశ్వరపురం తదితర గ్రామాలలో సిసి రోడ్డు నిర్మాణానికి రోడ్లు లెవెలింగ్ చేయిస్తున్నట్లు తెలిపారు.

ఎస్టీయూ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-మచిలీపట్నం : పెడన మండలంలో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం కూడా కొనసాగింది. ఎస్టీయూ పెడన మండల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. 70 మంది సభ్యత్వాలు నమోదు చేయించుకున్నారు. ఎస్టీయూ రాష్ట్ర నాయకులు కొమ్ము ప్రసాద్, కృష్ణాజిల్లా ఫైనాన్స్ సెక్రటరీ కొంతం మాధవరావు, పెడన మండల బాధ్యులు వి.రాజేష్ కుమార్, పి.రవీంద్ర కుమార్, అనిల్ సాయి రామ్, మహ్మద్ భేగ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

26న నిరసన విజయవంతం చేయండి

విశాలాంధ్ర-గుడివాడ : కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలకు నిరసనగా ఈనెల 26న జరిగే దేశ వ్యాపితంగా ప్రతి జిల్లా కేంద్రాలలో జరిగే ప్రదర్శన బహిరంగ సభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రజాసంఘాల నాయకులు కరపత్రాలను పంపిణీ చేశారు. శనివారం స్థానిక మార్వాడి గుడి వద్ద కార్మికుల సెంటరులో ప్రజా సంఘాల నాయకులు ఏఐటీయూసీ రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ కొమ్ముల సురేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌సిపి రెడ్డిలు ఈ నెల 26న జరిగే నిరసన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాహితీ స్రవంతి పట్టణా అధ్యక్షుడు లంకా సురేంద్ర, నాయకులు షేక్ మూసా, సింగవరపు రాంబాబు, జి మూర్తి, బాషా, ప్రజా సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

మొవ్వ పి.హెచ్.సి.లో డీఎంహెచ్ఓ విచారణ

విశాలాంధ-కూచిపూడి : మొవ్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఈనెల 5వ తేదీన అప్పటి వైద్యాధికారి డాక్టర్ ఎం.వేదరాజ్.పై సిబ్బందిచేసినఅభియోగాలను బహిరంగ విచారణ నిర్వహించి ఆ వైద్యాధికారినిసెలవు పై పంపిన జిల్లా వైద్య అధికారిణి డాక్టర్ జె గీతా బాయ్ శనివారం రెండవ విడత విచారణ నిర్వహించి సిబ్బంది నుంచి వ్యక్తిగతంగా లిఖితపూర్వకంగాస్టేట్మెంట్లుతీసుకున్నట్లు సమాచారం.! అత్యంత గోప్యంగా నిర్వహించిన ఈ విచారణ వివరాలను బహిర్గతం చేయలేదు. అప్పట్లో చేసిన పలు అభియోగాలలో కొన్ని అంశాలపై ఆన్లైన్లో పరిశీలిస్తూ సిబ్బందిని ప్రశ్నించినట్టుగాతెలిసింది.డాక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన ఈ విచారణలోవైద్యాధికారిగా ప్రస్తుతం పని చేస్తున్న సయ్యద్ అమీర్ కూడా పాల్గొన్నట్లు తెలిసింది. కాగా ఈ విచారణకు సెలవు పై వెళ్లిన వైద్యాధికారి డాక్టర్ ఎం వేద రాజ్ హాజరైనట్లుతెలిసింది..

విద్యార్థులకు నాసా కిట్లు అందజేత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రాజెక్టులను రూపొందించడంలో శ్రీచైతన్య యాజమాన్యం విద్యార్థులకు తోడ్పాటు అందిస్తోందని శ్రీచైతన్య ఏజీఎం నూతలపాటి అంజయ్య, ఆర్ఐ అప్పాజీ అన్నారు. స్థానిక బ్రిపాలెం రోడ్డులో ఉన్న శ్రీచైతన్య పాఠశాల నందు శనివారం నేషనల్ ఏరోనాటిక్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్(నాసా)వారిచే ఎంపిక కాబడిన స్పేస్ మోటల్, స్పేస్‌కాలనీ, స్పేస్ మైనింగ్ అనే ప్రాజెక్టులను రూపొందిస్తున్న విద్యార్థులకు నాసా కిట్లు అందజేసింది. ఈ సందర్భంగా ఏజీఎం అంజయ్య, ఆర్ఐ అప్పాజీ జాతీయ స్థాయిలో ఎంపికైన ప్రాజెక్టులను రూపొందించటంలో చూపిన ప్రతిభాపాటవాలను విద్యార్థుల సృజనాత్మకతను.. కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తెనాలి శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపల్ తిరుపతిరావు, పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీపతి, అకడమిక్ కో-ఆర్డినేటర్ గోపీ, డీన్ అశోక్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

విశాలాంధ్ర-మంగళగిరి : ఆత్మకూరు గ్రామంలో తాత శ్రీనివాసరావు ఇంటి వద్ద నుంచి ఆర్సీఎం చర్చి వరకు గల మట్టి రోడ్డును గ్రావెల్ రోడ్డుగా నిర్మాణం చేపట్టాలని ఎంటీఎంసీ కమిషనర్ అలీ బాషాకు సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శనివారం వినతిపత్రం అందజేశారు. కమిషనర్ వెంటనే స్పందించి త్వరలో స్మాల్ చిప్స్ డస్ట్‌తో నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఇంకా పలు సమస్యలను కమిషనర్ దృష్టికి సీపీఐ నాయకులు తీసుకెళ్లారు. వారు స్పందించి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, సీపీఐ మండల కార్యదర్శి జాన్ బాబు, గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మా నాగేశ్వరరావు, పంతగాని, దాసు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓటేశారు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మహారాష్ట్ర ఎన్నికల్లో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగించిన మహాయుతి కూటమిని ప్రజలు మెచ్చి భారీ మెజారిటీతో గెలిపించారని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ జమీల్ అహ్మద్ బేగ్ అన్నారు. ప్రజలు మెచ్చే విధంగా పాలన సాగించి ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధించడంలో విశేష కృషిచేసిన నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ నాయకులు అజిత్ పవార్, ప్రఫుల్ పటేల్‌ల నాయకత్వంలోని కార్యకర్తలు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ మహాయుతి కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమతూకం పాటిస్తూ పాలన అందిస్తుందని భావిస్తున్నానని బేగ్ అన్నారు. ఈ సందర్భంగా గుంటూరు కొత్తపేటలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ తరపున విజయోత్సవ వేడుకలను నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో కొత్తపేట క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.రాధాకృష్ణ, సెక్రటరీ కె.శ్రీధర్, జాయింట్ సెక్రటరీ కోట రామచంద్రరావు, సభ్యులు పాల్గొన్నారు.

మాజీ డిప్యూటీ సీఎంపై ఫిర్యాదు

విశాలాంధ్ర-తుళ్లూరు: వైసీపీ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా పనిచేసిన ధర్మాన కృష్ణదాస్ పై మండలంలోని పెదపరిమికి చెందిన కర్నాటి శ్రీనివాసరావు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజధాని రైతులను పెయిడ్ కూలీలని, అమరావతి ఉద్యమాన్ని కించపరుస్తూ రైతుల మనోభావాలు దెబ్బతినేలా అసభ్యకర పదజాలంతో దూషించిన కృష్ణదాస్ పై కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు ఫిర్యాదులో పేర్కొన్నారు.

అక్రమంగా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు: ఎస్పై

విశాలాంధ్ర-మంగళగిరి : అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపి తరలిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్సై సీహెచ్ వెంకట్ హెచ్చరించారు. మంగళగిరి మండల గ్రామీణ పరిధిలోని నవులూరు, ఎర్రబాలెం, బేతపూడి గ్రామాలలో అక్రమ మట్టి తవ్వకాలు జరిపితే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. నవులూరు గ్రామ శివారులో మట్టి అక్రమ రవాణా జరుగుతుందని రాబడిన సమాచారం మేరకు జేసీబీ, ట్రాక్టర్‌తో పాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచామని ఆయన తెలిపారు. గ్రామాలలో ముఠాలుగా ఏర్పడి మట్టి తవ్వకాలు జరిపిన వారిపై ఇప్పటికే చట్ట ప్రకారం చర్యలు తీసుకున్నామని హెచ్చరించారు. రెవెన్యూ, మైనింగ్ శాఖ అనుమతులు లేకుండా చట్ట వ్యతిరేకంగా ఎవరైనా మట్టి తవ్వకాలు జరిపితే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని అన్నారు. మండల రూరల్ పరిధిలోని ప్రజలు ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదని హెచ్చరించారు.

వద్రాణం మార్కండేయ బాబుకు ఘన సన్మానం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్ అర్బన్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన వద్రాణం మార్కండేయ బాబును స్థానిక అమరావతిరోడ్డులో ఉన్న గుంటూరు అన్నదాన సమాజం ఆడిటోరియంలో భారతీ సాంస్కృతిక సంగీత కళా వేదిక ఆర్గనైజర్స్, సేవాసదన్ (సామాజిక సేవా సంస్థ) ఆర్గనైజర్స్ మిరియాల ప్రసాదరావు, మిర్యాల గోపీ కుమార్‌ల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి భారతి సాంస్కృతిక సంగీత కళావేదిక అధ్యక్షులు మేకల రవీంద్రబాబు అధ్యక్షత వహించారు. మాజీమంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్, టీడీపీ నాయకులు డాక్టర్ నిమ్మల శేషయ్య, అఖిల భారత పంచాయతీ పరిషత్ ఉపాధ్యక్షులు జాస్తి వీరాంజనేయులు, కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు సంకటి లక్ష్మణరావు, జనసేన నాయకులు దేగల వెంకటేశ్వరరావు, బండి రామ ప్రభు, ఉప్పు వెంకటరత్తయ్య, ఆళ్ల హరి, కందుల సైదయ్య, సంకూరి శ్రీనివాసరావు, ఇర్రి సాయి, మామిడి రామారావు ముఖ్య అతిధులుగా హాజరై వద్రాణం మార్కండేయ బాబును సన్మానించారు. అనంతరం వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన వద్రాణం మార్కండేయ బాబు సేవలను వారు కొనియాడారు.

అనధికార నిర్మాణాలు కూల్చివేత

విశాలాంధ్ర-తాడికొండ : లాం గ్రామంలోని సర్వే నెంబర్ 199/4లో అనధికారకంగా చేపట్టిన నిర్మాణాలను శనివారం రెవెన్యూ అధికారులు పోలీసుల బందోబస్తు నడుమ కూల్చివేశారు. 2021లో అప్పటి వైసీపీ ప్రభుత్వం జగనన్న కాలనీ కింద 98 మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. అయితే కొందరు గ్రామ వైసీపీ నాయకులు కన్ను ఖాళీ స్థలాలపై పడింది. స్థలాలను ఆక్రమించి అమ్మకాలు జరిపారు. పేదలు ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. కొందరు స్థలాలలో రేకుల షెడ్లను వేశారు. అనధికార నిర్మాణాలను తొలగించాలని హైకోర్టు నుంచి రెవెన్యూ అధికారులకు ఆదేశాలు రావడంతో 26 ఇళ్లను కూల్చి వేశారు. మరో ఐదుగురికి నోటీసులు అందజేశారు. కొద్ది రోజులలో అనధికార ఇళ్లను ఖాళీ చేయాలని లేకుంటే వాటిని కూల్చివేస్తామని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు. తాము అప్పులు చేసి స్థలాలను కొనుగోలు చేసి రేకుల షెడ్లు వేసుకున్నామని కొందరి మాటలు విని తాము మోసపోయామని బాధితులు వాపోయారు. ఎస్సీల స్మశానాలకు సమీపంలో సైతం కొందరు అనధికార నిర్మాణాలు చేపట్టినట్లు రెవెన్యూ దృష్టికి వెళ్లటంతో విచారించి తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు ప్రకటించారు.

రోబోటిక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో కొత్తపుంతలు

జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ నరేంద్రరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: రానున్న రోజుల్లో రోబోటిక్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌తో వైద్య రంగం కొత్త పుంతలు తొక్కనుందని ప్రముఖ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్, సాయిభాస్కర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి తెలిపారు. యువ వైద్యులు వైద్య రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని సూచించారు. రెండు రోజులుగా స్థానిక జింఖానా ఆడిటోరియంలో జరుగుతున్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర సదస్సులో శుక్రవారం 'కీళ్ళ మార్పిడిలో రోబోటిక్ పాత్ర' అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రెండు సంవత్సరాల క్రితం వరకు వైద్య రంగంలో రోబోటిక్, ఏఐల పాత్ర అంతంత మాత్రమేనని, ప్రస్తుతం ప్రతి విభాగంలోనూ తమ ముద్ర వేస్తున్నాయన్నారు. ఒక్క కీళ్ళ మార్పిడి అంశంలోనే దేశ వ్యాప్తంగా 12 వేల రోబోటిక్స్ ఉన్నాయని, సాంకేతికత వినియోగం పెరిగే కొద్దీ పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని డాక్టర్ నరేంద్ర రెడ్డి పేర్కొన్నారు.

కేఎల్‌యూలో పూర్వ విద్యార్థులకు అవార్డులు

విశాలాంధ్ర-తాడేపల్లి : వడ్డేశ్వరంలోని కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం పూర్తిచేసుకుని సామాజికంగా, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో గుర్తింపు సాధించడంతో పాటు ఆయా రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకున్న పూర్వ విద్యార్థులను గుర్తించి వారికి వర్సిటీలోని పూర్వ విద్యార్థుల సంబంధాల విభాగం ఆధ్వర్యంలో వివిధ అవార్డులను ప్రకటించారు. కార్యక్రమానికి పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కేసీహెచ్ శ్రీ కావ్య కన్వీనర్‌గా, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.సోనీ కో-కన్వీనర్‌గా వ్యవహరించారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఐక్యు ఏసీ డీన్ డాక్టర్ రామకృష్ణ, విద్యార్థి సంక్షేమ విభాగ డీన్ సలహాదారు డాక్టర్ హబీబుల్లా ఖాన్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రసంగించారు. కన్వీనర్ డాక్టర్ కేసీహెచ్ శ్రీకావ్య మాట్లాడుతూ తమ వర్సిటీలో విద్యాభ్యాసం పూర్తి చేసుకుని దేశవిదేశాలలో ఉన్నత స్థానాన్ని అధిరోహించిన పూర్వ విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బరావు మాట్లాడుతూ వర్సిటీలో తమ వద్ద చదువుకున్న విద్యార్థులు ఎందరికో ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి చేరుకోవడం తమకు ఎంతగానో ఆనందదంగా ఉందన్నారు. అనంతరం అవార్డు గ్రహీతలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రొ ఛాన్సలర్ డాక్టర్ కేఎస్ జగన్నాథరావు, వైస్ ఛాన్సలర్ డాక్టర్ జీపీఎస్ వర్మ, ప్రొ వైస్ ఛాన్సలర్లు డాక్టర్ కె.రాజశేఖర రావు, డాక్టర్ ఎన్.వెంకటరామ్, డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలకు దొంతిరెడ్డి భరోసా

విశాలాంధ్ర-మంగళగిరి : నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి శనివారం పార్టీ కార్యాలయంలో వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు భయపడాల్సిన అవసరంలేదు మీకు అండగా జగన్‌మోహన్ రెడ్డి ఇక్కడ సమన్వయకర్తగా నేను వైసీపీ మీకు అండగా ఉంటుందన్నారు. పోలీసులకు భయపడాల్సిన అవసరం లేదని, సోషల్ మీడియా కార్యకర్తల కోసం నేనెప్పుడూ అండగా ఉంటాను ఏ సమయంలోనైనా నాకు ఫోన్ చేయవచ్చు ప్రతి కార్యకర్తకు నేను తోడుగా ఉంటా సోషల్ మీడియాలో కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్న వాటిపైనే పోస్టులు పెట్టాలే తప్ప వ్యక్తిగత పోస్టులు పెట్టవద్దని, మన వైపు తప్పు లేనంతవరకు మీ కోసం నేను ఎంత దూరమైన వస్తా అని అన్నారు. ఈ సమావేశంలో వైసీపీ సోషల్ మీడియా గుంటూరు జిల్లా కన్వీనర్స్, నియోజకవర్గ కోకన్వీనర్స్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎన్‌డీఎస్ఎస్ ఆధ్వర్యంలో వన సమారాధన

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నవ్యాంధ్ర దాసు సంక్షేమ సంఘం (ఎన్‌డీఎస్ఎస్) ఆధ్వర్యంలో ఈ నెల 24న పేరేచర్ల గుప్తా గారి మామిడితోటలో కార్తీక వన సమారాధన నిర్వహించనున్నట్లు ఎన్‌డీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మెండెం శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు చెవుల కోటిరామాంజనేయులు తెలిపారు. గుంటూరులో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సాయిభాగ్యశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఉచిత ఆరోగ్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. హరిదాస బంధువులు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చెవుల ఏడుకొండలు, నేలటూరి రవీంద్ర, వీధిపాండు రంగ స్వామి, పొత్తూరి చెన్నకేశవులు, మెండెం ఈశ్వరరావు, చవెవుల సాంబశివరావు, నామాల దామోదరం, జంగా నరేంద్ర, చెవుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : స్థానిక యనమదలలో గల కిట్స్ అక్షర్ కళాశాల నందు ఎన్‌సీసీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కళాశాల నందు ఎన్‌సీసీ విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ గోగినేని సాంబశివరావు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులతో మొక్కలు నాటించి సమాజంలో వృక్షములను సంరక్షించుకోవా ల్సిన బాధ్యత కూడా విద్యార్థులు తీసుకోవాలని తెలియజేశారు. కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రటరీ కోయి శేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామ కోటయ్య, వివిధ విభాగ అధిపతులు ఏఓ, 25 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ (ఏఎన్ఓ)బీఎన్ మల్లికార్జునరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెంచర్‌లో విద్యుత్ వైరు చోరీ

విశాలాంధ్ర-దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని ఒక వెంచర్‌లో అల్యూమినియం విద్యుత్ వైరు చోరీకి గురైంది. దాదాపు రూ.1.5 లక్షల ఖరీదు కలిగిన 2500 మీటర్ల విద్యుత్ తీగను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. దాంతో బాధితుడు దేవరశెట్టి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై సౌందర్ రాజన్ చెప్పారు.

మరుగుదొడ్లపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - కారంపూడి : ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా మండలంలోని నర మాలపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించి, స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. పంచాయతీ కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ పరిశుభ్రంగా ఉండాలని, ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఉండాలని, లేకుంటే స్థానిక సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సుబ్బారావు, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమాయమ్మ, పాఠశాల సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శాసల్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పశువుల షెడ్ నిర్మాణం చేపట్టాలి

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలో మంజూరైన పశువుల షెడ్ల నిర్మాణ పనులను మొదలుపెట్టాలని, లేకుంటే రద్దు చేసి కొత్త వారికి ఇస్తామని ఎంపీడీఓ పి. శివప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో శనివారం జరుగుతున్న సీసీ రోడ్డు, మినీ గోకులాల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈఓపీఆర్డీ అండ్ ఆర్డీపీ హెచ్ సత్యప్రసాద్, పీఆర్ ఏఈ పి.హనుమంతరావు, ఏపీఓ చినవెంకటేశ్వర్లు, ముత్తినేని పుల్లయ్య, ఎఫ్ఏ కె.రామబ్రహ్మరాజు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణ శిబిరాలు తనిఖీ

విశాలాంధ్ర-దుర్గి : ఓటర్ల జాబితా సవరణలో భాగంగా మండలంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలను శనివారం తహశీల్దార్ ఐ.ఫణీంద్ర కుమార్ సందర్శించారు. దుర్గిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఓటర్ల జాబితాను పరిశీలించారు. పోలింగ్ కేంద్రంపై ఉన్న బూత్ లెవల్ అధికారి పేరు తొలగించి ప్రస్తుత బీఎల్వో పేరు వ్రాయించాలని సూచించారు. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద బీఎల్వోలు అందుబాటులో ఉండి ఓటర్ల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని అన్నారు. ఆయన వెంట డేటా ఎంట్రీ ఆపరేటర్ అనిల్ శాస్త్రి ఉన్నారు.

భార్యను వేధిస్తున్న భర్తపై ఫిర్యాదు

విశాలాంధ్ర-దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని అంజనీపురం కాలనీకి చెందిన శాయిశ్రీకి విజయవాడలోని ప్రభాకరరావుతో మూడేళ్ల కితం పెళ్ళైంది. అయితే ఇప్పటికీ వరకట్నం కోసం భర్తతో పాటు అతని కుటుంబ సభ్యులు వేధింపులకు గురిచేస్తున్నారు. దాంతో ఆమె శనివారం స్థానిక పోలీసులను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో బాధితురాలైన ఆమె తన భర్తతో పాటు అత్త, మామ, ఆడపడుచుపై ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నలుగురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పాపారావు చెప్పారు.

26న మంజుల ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-రెంటచింతల: హస్తకళల అభివృద్ధికి తోడ్పాటునిస్తానని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చినట్లు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ చేరెడ్డి మంజులారెడ్డి తెలిపారు. విజయవాడలో మంత్రి కార్యాలయంలో శనివారం కలిసి హస్తకళల సంస్థ గురించి చర్చించినట్లు వెల్లడించారు. ఈ నెల 26న విజయవాడ లోని శిల్పారామంలో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమానికి నర్సరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల, గురజాల ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మారెడ్డి యరపతినేని శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరైతున్నట్లు తెలిపారు.

మన జీవితాలను మనమే బాగు చేసుకోవాలి: చక్రపాణి

విశాలాంధ్ర-దాచేపల్లి : ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా మన జీవితాలను మనమే బాగు చేసుకోవాలని రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు విశ్రాంత కమిషనర్ చక్రపాణి విద్యార్థులకు హితబోధ చేశారు. దాచేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ పాఠ శాల, కేసానపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఇంటర్ విద్యార్థులకు శనివారం వ్యక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణపురంలోని కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభకు ప్రిన్సిపాల్ టీజే చంద్రశేఖర్ బాబు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన చక్రపాణి మాట్లాడుతూ పోటీతత్వంలో వచ్చే అవకాశాలను ప్రతిఒక్కరూ అందిపుచ్చుకోవాలని చెప్పారు. ఉద్యోగ అవకాశాలతో పాటు యువ పారిశ్రామికవేత్తలుగా ఎదగడంతో పాటు రాణించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ సర్వీసులకు కూడా వెళ్ళడానికి సిద్ధమై పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. సీపీఐ సీనియర్ నాయకుడు, మహాత్మాగాంధీ విద్యాభివృద్ధి ట్రస్టు చైర్మన్, కళాశాల అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షులు తెలనాకుల సత్యనారాయణ మాట్లాడుతూ దాచేపల్లికి డిగ్రీ కళాశాల మంజూరు చేస్తే ఇంటర్ తరహాలోనే విద్యార్థులకు దాతల సహకారంతో మధ్యాహ్నం పూట ఉచితంగా భోజనం పెడతామని ప్రభుత్వానికి విన్నవించారు. అదేవిధంగా మౌలిక వసతులు, సదుపాయాలు కూడా కల్పించనున్నట్లు భరోసా ఇచ్చారు. గుంటూరు ఆర్జేడీ ఎస్వీ సుబ్బారావు, పల్నాడు జిల్లా డీఐఈఓ లీలావతి దేవీ, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు పెరుమాళ్ళ శివన్నారాయణ, సీపీఐ సీనియర్ నాయకుడు బుర్రి కృష్ణారెడ్డి, ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకుడు కోలా నవజ్యోతి తదితరులు మాట్లాడారు. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు. హాజరైన విద్యార్థులకు సీపీఐ నేత తెలనాకుల సత్యనారాయణ భోజన వసతి కల్పించారు. అధ్యాపకులు జ్వాలాంబ, వెంకటరెడ్డి, నరసింహారావు, రవికుమార్, స్వాతి, ఝాన్సీ రాణి, వెంకటేశ్వర్లు, వాసు, కోటేశ్వరీ, రవి, నర్మద తదితరులు పాల్గొన్నారు. తొలుత చక్రపాణి కళాశాల అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు.

విజయవంతంగా సైన్స్ ఎక్స్పో అండ్ క్విజ్ కాంపిటీషన్స్

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక విశ్వ సాయి జూనియర్ కళాశాలలో వినుకొండ నియోజకవర్గ స్థాయి పాఠశాలల్లో 8,9,10 విద్యార్థులకు సైన్స్ ఎక్స్పరిమెంట్స్ పై కాంపిటేషన్స్ మరియు క్విజ్ కాంపిటీషన్స్ శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా యమ్.ఈ.ఒ జఫ్రుల్లా ఖాన్, బెజవాడ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ బి.వి.నాగేశ్వరరావు, భారతీ బీ.ఈ.డి. కళాశాల డైరెక్టర్ గాలి శ్రీనివాసరావు, రిటైర్డ్ హెచ్.ఎం. భాగవతల రవికుమార్ మరియు కళాశాల అధ్యాపకు గ్రంథము విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 120 మంది సైన్స్ ఎక్స్పరిమెంట్స్ ప్రజెంటేషన్ చేశారు. అలాగే 40 టీంలు క్విజ్ లో పాటిస్పేట్ చేయడం జరిగింది. వీరికి బహుమతులుతో పాటు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారని కళాశాల డైరెక్టర్ డాక్టర్ యడవల్లి శ్రీనివాస్ శర్మ, ప్రిన్సిపాల్ శ్రీవల్లి పావని తెలియజేశారు.

రైల్వేస్టేషన్‌లో వాటర్ ప్లాంట్ ప్రారంభం

విశాలాంధ్ర-పెదకూరపాడు : జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అర్థిమళ్ళ రమేష్ జన్మదినంను పురస్కరించుకొని విశ్రాంత గేట్ మెన్ ముట్లూరి సుబ్బారావు కుమారుడు శ్రీనివాసరావు(రైల్వే స్టేషన్ మాస్టర్) సొంత నిధులతో ప్రయాణికులకు శుద్ధ జలం అందించేందుకు మినరల్ వాటర్ యూనిట్ ఏర్పాటు చేశారు. శనివారం వాటర్ ప్లాంట్‌ను జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్థిమళ్ళ రమేష్ ప్రారంభించారు. రైల్వే సిబ్బంది స్టేషన్ మాస్టర్ పీవీఎస్ఎస్ రావు, ఎం.సుధీర్, కుమారస్వామి ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. నేతలు బెల్లంకొండ రాంగోపాలరావు, గళ్ళ బాబు, వడ్లమూడి అప్పారావు, నెల్లూరి మల్లి, చెన్నుపాటి బుల్లిబాబు, భావన, రాంబాబు, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

విశాలాంధ్ర - వినుకొండ : బడుగు బలహీన వర్గాల యువ భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ప్రతిక్షణం కాంక్షించే ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సూచన మేరకు వినుకొండ మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ శనివారం ఎన్.ఎస్.పి కాలనీ లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో పారిశుధ్య సౌకర్యాలు, భోజన వసతి కల్పన వంటి సదుపాయాలను పరిశీలించారు. తన పర్యటనలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని మరియు శ్రేష్ఠత కోసం ప్రయత్నించాలని గురుకులంలో ఉన్న వాతావరణాన్ని సద్వినియోగ పరుచుకుని భవిష్యత్తు ఉన్నతికి సోపానాలు వేసుకోవాలని హితవుపలికారు. విద్యార్థులతో నిమగ్నమై పాఠశాల సౌకర్యాలను పరిశీలించి విద్యార్థులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన మరియు ఉన్నత అభ్యాస వాతావరణానికి ప్రాప్యతను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తదుపరి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి మునిసిపల్ సేవలకై సంకోచించరాదని గురుకుల అధ్యాపకులకు నిర్వాహకులకు సూచించారు.

ఓటర్ల సవరణ కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర - కారంపూడి : స్థానిక పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కేంద్రాన్ని నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డిప్యూటీ కలెక్టర్ వరద సుబ్బారావు శనివారం పరిశీలించారు. బూత్ లెవెల్ అధికారులకు సూచనలు అందించిన ఆయన . దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలాన్నారు. రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ ప్రత్యేక శిబిరాన్ని ఓటర్లందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట ఇంచార్జ్ ఆర్ ఐ శ్రీనివాస్, వీఆర్వో ప్రభుదాస్ ఉన్నారు.

తూతూమంత్రంగా సర్వసభ్య సమావేశాలు

విశాలాంధ్ర-శావల్యాపురం : గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చి త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం మూడు నెలలకోసారి నిర్వహించే సర్వసభ్య సమావేశాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు డుమ్మా కొడుతూ ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు గారుస్తున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. మండలంలోని

అధికారులు, ప్రజాప్రతినిధులు గైర్హాజరు

15 మంది సర్పంచ్‌లకు నలుగురు, 11 మంది ఎంపీటీసీలకు ఆరుగురు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. ఎంపీడీఓ పేరుమీన శీతారామయ్య, తాహశీల్ధార్ సుజాత, వైస్ ఎంపీపీలు చెన్నంశెట్టి రంగారావు, నంబూరి ప్రభావతి, వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-పెదకూరపాడు : పేదరికంతో బాధపడుతూ అనారోగ్యం భారినపడిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ లేఖ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి అచ్చంపేట మండలంలోని 5 మందికి మంజూరైన 3,67,744ల చెక్కులను నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చేతుల మీదుగా బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రతి విషయంలోనూ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. అనారోగ్యం బారిన పడిన పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించడం ద్వారా ప్రభుత్వం వారికి భరోసాగా నిలుస్తుందన్నారు. ప్రతిఒక్కరికీ మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వాసుపత్రుల్లో అధునాతన సౌకర్యాల కల్పనకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు.

నేడు రజక కార్తీక వన సమారాధన

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండల కేంద్రమైన రొంపిచర్ల శివాలయంలో ఈ నెల 24న రజక కార్తీక వన సమారాధన 4వ వార్షికోత్సవ వేడుకలు జరగనున్నాయని రజక సంఘం మండల అధ్యక్షుడు పిడెం హుస్సేన్ శనివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రజకుల ఆత్మీయ సమావేశం, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ముఖ్యఅతిథిగా రజక సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పాతపాటి అంజిబాబు, కోటప్పకొండ రజక అన్నదాన సత్రం కమిటీ అధ్యక్షుడు బాదుగున్నల శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు మర్రిపూడి రాంబాబు, ప్రముఖ న్యాయవాది కంభంపాటి కోటేశ్వరరావు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ వర్గాల ఐక్యవేదిక అధ్యక్షుడు పొనుగుపాటి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొంటారని అన్నారు.

సత్యసాయి బాబా జయంతి

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : సత్యసాయి బాబా 99వ జయంతి వేడుకలు విజయపురిసౌత్‌లోని శ్రీ సత్యసాయి ప్రేమ మందిరంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు హనుమంత చార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని పల్లకిలో గ్రామ పురవీధుల్లో వైభవంగా ఊరేగింపు జరిపారు. సత్యసాయి బాబా జయంతి సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, హిల్ కాలనీ కమలా నెహ్రూ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. మధ్యాహ్నం 1000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కె.శ్రీహరి ప్రసాద్, జానారెడ్డి, వెంకట సుబ్బయ్య, గొంతిన సాయి, రాజేష్, హనుమంతరావు, రామకృష్ణ, శివ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా రాజారావు

విశాలాంధ్ర-దాచేపల్లి : యూటీఎఫ్ మండల కమిటీ అధ్యక్షుడుగా రాజారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం నారాయణపురంలోని శాఖ కార్యాలయంలో ఉపాధ్యాయులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. దీనిలో భాగంగానే గౌరవాధ్యక్షులుగా నాగెండ్ల యేషయ్య, ప్రధాన కార్యదర్శిగా తగరం ఆనంద్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శిగా వాసుదేవరావు, సహాయ అధ్యక్షునిగా షేక్ నాగులు మీరా, సహాయ అధ్యక్షురాలిగా రత్నకుమారి, కోశాధికారిగా జీవీ శ్రీనివాసరావు, అదనపు కార్యదర్శిగా సుబ్బలక్ష్మి, మహిళా కార్యదర్శులుగా సీహెచ్ వెంకటరమణ, స్వరూపాదేవి, సీతతో పాటు పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. పల్నాడు జిల్లా కార్యదర్శి వట్టెపు నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియను పూర్తి చేశారు. అనంతరం అందరినీ ఘనంగా సన్మానించారు.

జీవీకి ఘన స్వాగతం

విశాలాంధ్ర-శావల్యాపురం: ప్రభుత్వ చీఫ్ విప్‌గా జీవి ఆంజనేయులు బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటి సారిగా నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా కూటమి నాయకులు శనివారం ఘంటావారిపాలెం వద్ద ఘన స్వాగతం పలికారు. ఘంటావారిపాలెం వద్ద మహిళలు మంగళ హారతులు ఇవ్వగా, నాయకులు గజ పూలదండలతో జివికి ఘనంగా స్వాగతం పలికారు. మండలంలోని వేల్పూరు, పొట్లూరు, శావల్యాపురం, కనమర్లపూడి వద్ద కార్యకర్తలు, అభిమానులు రోడ్డుపైకి వచ్చి పూలదండలు వేసి పువ్వులు చల్లి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

నేడు పల్నాడు ముదిరాజ్ కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-దాచేపల్లి : పల్నాడు ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన సమారాధనతో పాటు కళ్యాణ మండపానికి శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ముదిరాజ్ సంఘం దాచేపల్లి అధ్యక్షుడు యల్లబోయిన రామకోటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సీపీఐ కళ్యాణ మండపంలో జరిగే ఈ కార్యక్రమానికి నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, టీటీడీ పాలకమండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తితో పాటు ముదిరాజ్ సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా నాయకులు వస్తున్నారన్నారు. ముదిరాజ్ సంఘ పెద్దలకు సన్మానం, కార్తీక మాస వన భోజనాలు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని, పల్నాడు జిల్లాలో ఉన్న ముదిరాజ్ సంఘీయులు హాజరుకావాలని ఆయన కోరారు.

శ్రీ సత్యసాయి బాబా జయంతి

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రమైన దుర్గి శ్రీ సత్యసాయి మందిరంలో అన్నదాన పథకం నిర్వాహకులు పలుచూరి వెంకట సుబ్బారావు నేతృత్వంలో కార్తీకమాస వన భోజనాలు, బాబా 99వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. గ్రామంలో బాబా చిత్రపటంతో భక్తబృందం భజనలు చేస్తూ ప్రజలకు అరిసెలు పంపిణీ చేస్తూ నగర సంకీర్తన నిర్వహించారు. భక్తుల నడుమ కేక్ కట్ చేశారు. మందిరంలో ఉన్న ఉసిరి చెట్టు కింద దేవదేవుళ్ళ పటాలు పెట్టి ప్రత్యేక పూజలు చేశారు.

ఫ్లై ఓవర్‌తో పాటు ఆర్‌యూబీ అవసరమే: పౌర సంఘాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు నడిబొడ్డున ఉన్న శంకర్ విలాస్ ఫ్లై ఓవర్ ప్రస్తుతం ట్రాఫిక్ రద్దీతో కొనసాగుతున్న పరిస్థితుల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వ రవాణా శాఖామాత్యులు నితిన్ గట్కరి, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ల చొరవతో శంకర్ విలాస్ ఫ్లైఓవర్‌కు రూ.98 కోట్ల నిధులు కేటాయించడం పట్ల జనచైతన్య వేదిక, అవగాహన సంస్థ, రేట్ పేయర్స్ అసోసియేషన్, మానవత సంస్థ, నేస్తం, గుంటూరు కేసరి సేవా సమితి, కోవిడ్ ఫైటర్స్ సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జరిగిన మీడియా సమావేశంలో పౌర సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం శంకర్ విలాస్ ఫ్లై ఓవర్‌తో పాటు రోడ్డు అండర్ బ్రిడ్జ్ నిర్మిస్తే బ్రాడీపేట, అరండల్ పేటలలో కేంద్రీకృతమైన వాణిజ్య కార్యక్రమాలకు, రైల్వే స్టేషన్, మెడికల్ కాలేజ్, జనరల్ హాస్పిటల్, కోర్టు సముదాయం, సెయింట్ జోసెఫ్ హాస్పిటల్, ప్రభుత్వ మహిళ కళాశాలకు వెళ్ళే వాహనదారులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ప్రతిరోజు సగటున 50 వేల వాహనాలు ప్రయాణం చేస్తున్న పరిస్థితులలో రోడ్డు అండర్ బ్రిడ్జ్ కూడా ఉంటే సైకిళ్లు, రిక్షాలు, బైకులు, ఆటోలు, కార్లు, అంబులెన్స్‌లు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు లేకుండా ప్రయాణించవచ్చని సూచించారు. రోడ్డు ఓవర్ బ్రిడ్జ్ ఒకటే ఉంటే పెద్ద వాహనాలకు మాత్రమే ఉపయోగంగా ఉంటుందని, రోడ్ అండర్ బ్రిడ్జ్ వలన కూడళ్ళల్లో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కావన్నారు. ఫ్లై ఓవర్ నిర్మాణం ఆలస్యం కాకుండా నిర్ణీత కాల పరిమితులో పూర్తి చేసే విధంగా నిబంధనలు రూపొందించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, నేస్తం సహ వ్యవస్థాపకులు టి.ధనుంజయరెడ్డి, గుంటూరు కేసరి సేవా సమితి కన్వీనర్ నడింపల్లి గురుదత్, గుంటూరు రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓ.నారాయణరెడ్డి, జనచైతన్య వేదిక రాష్ట్ర కార్యదర్శి పి.శేషుబాబు, కోవిడ్ ఫైటర్స్ ముజీబ్ భాషా, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పన్నాల సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నేషనల్ ఫార్మసీ వీక్

విశాలాంధ్ర-మంగళగిరి: ఆత్మకూరు నిర్మల ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ నుండి 23వ తేదీ వరకు "నేషనల్ ఫార్మసీ వీక్" పేరిట కార్యక్రమాన్ని నిర్వహించారు. నేషనల్ ఫార్మసీ వీక్ శనివారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ సాంస్కృతిక పోటీలు, పోస్టర్ ప్రజెంటేషన్, రోబోటిక్స్ ఇన్ ఫార్మసీ అండ్ సైంటిఫిక్ ఎగ్జిబిట్, ఫార్మా క్రాఫ్ట్, ఫైర్ లెస్ కుకింగ్, ఫ్లాష్ మాబ్ తదితర పోటీలలో నిర్మలా కళాశాల విద్యార్థులు మరియు చేబ్రోలు హనుమయ్య ఫార్మసిటికల్ సైన్స్ విద్యార్థులు పాల్గొని ఆసక్తికరమైన బహుమతులను గెలుచుకున్నారు. కార్యక్రమంలో మొత్తం 430 మంది విద్యార్థులు పాల్గొనారు. ముఖ్య అతిథులుగా కాలేజీ సెక్రటరీ,కరస్పాండెంట్ సిస్టర్ జి.నిర్మలా జ్యోతి, నిర్మల ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.పాముల రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ జి.స్వప్న విభాగాధిపతులు డాక్టర్ ఆశా బేగం, డాక్టర్ పి.పద్మావతి, డాక్టర్ హరే కృష్ణ రాయ్, డాక్టర్ అలీ, ముఖ్య పాత్ర పోషించి కార్యక్రమాలను విజయవంతం చేశారు.

సమస్యల పరిష్కారం కోరుతూ మంత్రికి వినతి

విశాలాంధ్ర - వినుకొండ : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రారంభోత్సవానికి వినుకొండ పట్టణమునకు వచ్చిన మంత్రి బాల వీరాంజనేయ స్వామిని ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన వైద్య మిత్ర దళిత గిరిజన కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి ఆధ్వర్యంలో కలిశారు. రాష్ట్రంలో వివిధ సంక్షేమ పథకాలు జనవరి నుండి ప్రారంభం కాబోతున్న సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు 25 వేల వరకు ఉన్న ప్రతి ఉద్యోగికి సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని ఎన్నికల్లో భాగంగా ఎన్డీఏ కూటమి హామీ ఇచ్చినదని ఆ హామీని నెరవేర్చుకునే దిశగా రాష్ట్రంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రేషన్ కార్డులు వారి తల్లిదండ్రులకు పింఛన్ అమలయ్యే విధంగా జీవో ఇప్పించాలని మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి మరియు స్థానికై ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు కు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వటం జరిగినది వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు అయ్యేవిధంగా ప్రయత్నం చేస్తామని చెప్పడం జరిగింది. వైద్య మిత్రల కేడర్ ఫైల్ మరియు జీతాల పెంపు సంక్షేమ పథకాలు తల్లికి వంద నం రేషన్ కార్డు పింఛన్లు ఇవన్నీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా న్యాయం చేస్తామని వారు చెప్పటం జరిగింది. సాంఘిక సంక్షేమ శాఖమంత్రిని కలిసిన వారిలో పల్నాడు జిల్లా జనరల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి వెంకటేశ్వర్లు, వినుకొండ గవర్నమెంట్ హాస్పిటల్ వైద్య సేవ డీఈవో ప్రేమ్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

రబీలో మాగాణికి బీమా సౌకర్యం

విశాలాంధ్ర-రెంటచింతల : పల్నాడు జిల్లాకు రబీలో మాగాణి వరి పంటకు పీఎంఎఫ్ బివై పథకం ద్వారా భీమా చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని జిల్లా వనరుల కేంద్రం శిక్షణాధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. శనివారం సత్రశాలలో నిర్వహించిన శిక్షణా శిబిరంలో అన్ని గ్రామాల అన్నదాతలు పాల్గొన్నారు. బీమా చేయడం వల్ల తుపానులు, కరువు, అకాల వర్షాలు, సంభవించినప్పుడు అన్నదాతలకు ఆర్థిక భరోసా కల్పిస్తుంది. ఎకరాకు రూ.42వేల వరకు భీమా సౌకర్యం ఉంటుంది. అందుకోసం హాలికులు ఎకరాకి రూ. 630లు డిసెంబరు 31లోగా చెల్లించాలని సూచించారు. పంట రుణం పొందిన రైతాంగాన్ని ప్రీమియం సొమ్ము బ్యాంకులు వసూలు చేసి భీమా కంపెనీకి చెల్లిస్తారు. రుణం పొందిన అన్నదాతలు సీఎస్సీ, సచివాలయంలోని డిజిటల్ సహాయకులు, సొసైటీలు, పోస్టాఫీసులకు వెళ్లి ఆధార్, కాలుగా పంట వేసిన దృవపత్రం, బ్యాంకు వివరాలు అందజేసి ఆన్లైన్ ద్వారా ప్రీమియం చెల్లించి తక్షణమే రశీదు పొందాలి. ఈ-క్రాప్ నమోదు తప్పని సరిగా చేయించుకోవాలి. కార్యక్రమంలో ఏఓ బ్రహ్మారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-శావల్యాపురం : మండల యూటీఎఫ్ శాఖ నూతన కార్యవర్గం మండలంలోని స్థానిక జడ్పీ పాఠశా లలో శనివారం నిర్వహించారు. గౌరవ అధ్యక్షునిగా మాదాల రామకోటేశ్వరరావు, అధ్యక్షునిగా పామర్తి సురేష్, ప్రధాన.కార్యదర్శిగా గుడ్లూరి ప్రసాద్, ఉపాధ్య క్షులుగా భువనేశ్వరి దేవి, మల్లాపరపు బాబురావు, కోశాధికారిగా కొలుసు వీరాంజనేయులు ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులచే ఎన్నికల పరిశీలకుడు ఎం.పోలయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల తమవంతు బాధ్యతగా పనిచేస్తామని నూతన కమిటీ ప్రకటించింది.

ప్రజాగ్రహంతోనే ప్రభుత్వాలు పరాజయం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : 2024 సంవత్సరంలో ఎన్నికలు జరిగిన 70 దేశాల్లో 80 శాతం ప్రభుత్వాలు పరాజయం పాలయ్యాయని పలువురు మేధావులు, విద్యావంతులు పేర్కొన్నారు. సమకాలీన ప్రపంచ రాజకీయ చరిత్రలో ఇదొక రికార్డుగా నిలిచిపోతుందన్నారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో 'ప్రపంచ దేశాల ప్రజల ఆగ్రహం-అధికార పార్టీల ఓటమి' అన్న అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా విశ్లేషకులు, ఇంజనీర్ ఎన్. సదాశివం మాట్లాడుతూ ఈ ఏడాది 70కి పైగా దేశాలు ఎన్నికల పరీక్షకు నిలవడంతో 2024ను ప్రజాస్వామ్య సంవత్సరంగా అభివర్ణించవచ్చన్నారు. భారత్, అమెరికా, యూకే, యూరోపియన్ యూనియన్, జపాన్, రష్యా లాంటి అనేక చోట్ల ఈ ఏడాది ఎన్నికలు జరిగాయన్నారు. వీటిల్లో 20 శాతం దేశాల్లో మాత్రమే అధికారంలో ఉన్న పార్టీలు తిరిగి నెగ్గాయన్నారు. మిగతా అన్ని చోట్లా అధికారంలో ఉన్న వారికి ప్రజలు చుక్కలు చూపించారన్నారు. విద్యావేత్త ముప్పాళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ ప్రభుత్వాలపై ప్రజాగ్రహం గ్లోబల్ ఫ్రెండ్‌గా మారిందని, యధాతధాస్థితిని కొనసాగించటానికి ఏమాత్రం సిద్ధంగా లేమని అమెరికా నుంచి సెనెగల్ దేశాల దాకా ప్రతి చోటా ప్రజలు చాటి చెప్పారన్నారు. ఈ చర్చలో అధ్యాపకులు సి.సుబ్బారెడ్డి, విద్యావేత్త ఆర్.వి సింగరయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నిర్వహిద్దాం

విశాలాంధ్ర-రొంపిచర్ల : ఈ నెల 26వ తేదీన మంగళవారం భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని భారతదేశ వ్యాప్తంగా గ్రామ గ్రామాన, పట్టణములలో వాడవాడలా ఘనంగా నిర్వహించాలని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ పిలుపునిచ్చారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవమును ఘనంగా నిర్వహించేవిధంగా ప్రభుత్వం ఆదేశాలివ్వాలని డిమాండ్ చేశారు. దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పలుచోట్ల ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.

నేడు అరబ్బీ పాఠశాల బాలికలకు ధృవపత్రాల అందజేత

ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ రాక

ఏర్పాట్లను సమీక్షించిన పోలీసు అధికారులు

విశాలాంధ్ర-దాచేపల్లి: ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో పేరొందిన దాచేపల్లి లోని అరబ్బీ బాలికల పాఠశాల పదిహేను ఏళ్ళుగా ప్రజా సహకారంతో నడుస్తోంది. అంజుమన్ కమిటీ అధ్యక్షుడు మౌలానా ముస్తఫా, ముఫ్తీ యూనుస్ సోదరులు 2008లో ఈ పాఠశా లను నెలకొల్పి ఉచితంగా నడుపుతున్నారు. తాజాగా ఈ విద్యా సంవత్సరంలో దాదాపు 200 మంది బాలికలు అరబ్బీ విద్యను అభ్యసిస్తున్నారు. ఈ 15 ఏళ్ళ కాలంలో 2 వేల మందికి పైగా విద్యార్థులు చదువుక ున్నారు. వారిలో 100 మంది ఐదేళ్ళ ఆలీం కోర్సు, 360 మంది మూడేళ్ల తర్బియత్ కోర్సును పూర్తి చేశారు. మరో 700 మంది రెండేళ్ల పాటు విద్యను అభ్యసించారు. వీరందరి మాదిరి గానే ఈ ఏడాది కూడా ఐదేళ్ళ ఆలీం కోర్సును పూర్తి చేసిన 15 మంది విద్యార్థులకు ఆదివారం తగిన దృవపత్రాలు ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేయనున్న సభకు ముఖ్య అతిథులుగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, టీటీడీ పాలకమండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మౌలానా ముస్తాక్ అహమ్మద్‌తో పాటు ఏపీ, తెలంగాణ లోని పలువురు ముస్లిం మత పెద్దలు తరలి వస్తున్నారు. దీని కోసం భారీ ఎత్తున ఏర్పాటు చేసిన సభా ప్రాంగణాన్ని శనివారం ఎస్సై లు పాపారావు, సౌందర్ రాజన్ పరిశీలించారు. కావున ఈ కార్యక్రమానికి ముస్లిం ప్రజలు, మహిళలు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు మౌలానా ముస్తఫా, ముఫ్తీ యూనుస్ సోదరులు కోరారు.

CHANGE OF NAME

I, **KONKAYALA SIVA KOTI REDDY** (Old Name), S/o. **Konkayala Venkatappa Reddy**, Resident of Door No.2-192, Ramireddypeta, Krosuru Village and Mandal, Palnadu District - 522410, Andhra Pradesh. I have changed my name as **KONKAYALA KOTI REDDY** (New Name) S/o. **Konkayala Venkatappa Reddy.** Hereafter my name is known as **KONKAYALA KOTI REDDY** (New Name) S/o. **Konkayala Venkatappa Reddy.**

దస్తావేజు పోయినది

గుంటూరు సిటి, ఏటి అగ్రహారం, శ్రీరామ్‌నగర్, ప్రస్తుతం: గుంటూరు సిటి, ఎన్‌జిఓ కాలనీ 4వ లైను, ఆంజనేయ ఎన్‌క్లేవ్, ఫ్లాట్ నెం.302రు కాపురస్తులు (లేటు) **మున్నంగి సుబ్బారెడ్డి గారి కుమారుడు మున్నంగి చంద్ర శేఖర్ రెడ్డి (సెల్: 94408 84154)** అను నేను తెలియజేయునది:- నా పేరిట గుంటూరు సిటి, హనుమాన్‌నగర్ బాపతు నల్లపాడు **డి.నెం. 142రు నందలి చ.గ.599.7/9** స్థలము కలదు. సదరాస్తి నా పేరిటకు **ది.30-09-2000**న శ్రీఖాకుళం సుబ్బారావు గారి దత్తు కుమారుడు శ్రీఖాకుళం శివ ప్రసాదరావు గారి నుండి విక్రయ **దస్తావేజు నెం.2979/2000** రుగా నల్లపాడు ఎస్‌ఆర్‌ఓ నందు రిజిష్టరు కాబడినది. సదరు ఒరిజినల్ దస్తావేజును **ది.05-11-2024**న నా ఇంటి వద్ద నుండి ఎన్‌జిఓ కాలనీ సెంటర్‌కు వెళ్లి జిరాక్సు తీసుకుని తిరిగి ఇంటికి వచ్చుచుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

విశాలాంధ్ర

జీవీకి ఘన స్వాగతం..

విశాలాంధ్ర - వినుకొండ : చీఫ్ విప్ హోదాలో మొదటిసారి నియోజకవర్గంలో అడుగుపెట్టిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుకు శనివారం ఘన స్వాగతం లభించింది. పోటెత్తిన అభిమాన సందోహం మధ్య స్వాగత ర్యాలీ సందడిగా సాగింది. డప్పు వాయిద్యాలు, డీజే సందడి, బాణ సంచా మోతలు, కార్యకర్తల కేరింతల మధ్య స్వాగతం పలికారు. భారీ క్రేన్ల సాయంతో జీవీకి గజమాలలు వేసి అభిమానాన్ని చాటుకున్నారు. గంటావారిపాలెం వద్ద ఓపెన్ టాప్ కారు నుంచి ప్రజలకు అభివాదం చేశారు. ప్రజలు, కార్యకర్తలు ఎక్కడికక్కడే ఎదురెళ్లి తమ అభిమానం చాటుకున్నారు. నియోజకవర్గం నలుమూలల నుంచి అభిమానులు, తెలుగుదేశం, జనసేన, భాజపా కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. అంతకుముందు నరసరావుపేట బైపాస్ వద్ద మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, తెలుగు దేశం, జనసేన, బీజేపీ నాయకులు సాదర స్వాగతం పలికారు. శాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి అభిమానం చాటుకున్నారు. అనంతరం వినుకొండ నియోజకవర్గం స్వాగత ద్వారం శావల్యాపురం మండలం గంటావారిపాలెం వద్ద ఘనస్వాగతం లభించింది.

సుప్రీంకోర్టు న్యాయమూర్తికి స్వాగతం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక సంపత్ నగర్ లోని శారదా పీఠానికి విచ్చేసిన సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్‌విఎన్ భట్టిని శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.యస్.బి.జి.పార్థ సారథి, కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. కార్యక్రమంలో గుంటూరు ఆర్డీఓ కే.శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

మహా ప్రదర్శన, ధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తాడికొండ : ఈ నెల 26న గుంటూరు నగరంలో జరిగే మహా ప్రదర్శన, ధర్నా బహిరంగ సభను జయప్రదం చేయాలని రైతు సంఘ నాయకులు ముప్పాళ్ళ శివశంకరరావు, చింతల భాస్కరరావు, కె.పూర్ణయ్య శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ మేరకు నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలో కరపత్రాలను విడుదల చేశారు. రైతు సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

పేదలకు ఇంటి నివేశన స్థలాలు ఇవ్వాలి: సీపీఐ

విశాలాంధ్ర-మంగళగిరి : అర్హులైన పేదలందరికీ నివేశన స్థలాలు ఇవ్వాలని సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మంగళగిరి పట్టణంలోని ఇందిరానగర్ సచివాలయం వద్ద అర్జీదారులతో కలిసి సచివాలయ అడ్మిన్ సెక్రటరీకి అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరపతయ్య మాట్లాడుతూ గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు పాటు ఇంటి నిర్మాణానికి కనీసం రూ.5

లక్షలు ప్రభుత్వం కేటాయించాలని కోరారు. గత ప్రభుత్వం పేదలకు నిరుపయోగమైన ప్రాంతాలలో నివేశన స్థలాలు మంజూరు చేసిన ఉపయోగం లేకుండా పోయిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్థానిక శాసనసభ్యులు మంత్రి నారా లోకేష్ నిరుపేదలకు త్వరితగతిన నివేశన స్థలాలను ఇచ్చి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు. మంగళగిరి నియోజకవర్గంలో చెరువులు, కాలవ గట్లు, పోరంబోకు, స్థలాలలో ఎన్నో ఏళ్ల నుంచి నివాసం ఉంటున్న వారందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని పక్కా గృహ నిర్మాణానికి నిధులు కేటాయించాలని తిరుపతయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, ఇంద్రానగర్ శాఖ కార్యదర్శి ఉడత శ్రీనివాసరావు, కౌతరపు అనూష పాల్గొన్నారు.

బాధితులకు డాక్టర్ విజయ నిత్యావసరాలు అందజేత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇటీవల సంభవించిన వరదల ముంపునకు గురై అన్ని కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న పెదలంక గ్రామానికి చెందిన సుమారు 25 కుటుంబాలకు ప్రముఖ సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ విజయ లలిత (గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్) తరుపున శనివారం సాయాన్ని అందజేశారు. నిత్యావసర వస్తువులు అయిన బియ్యం, కందిపప్పు, వంటనూనె, దుప్పట్లు, చీరలు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు ఆ వైపరీత్యాల బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇటువంటి సమయాలలో నిరాశ్రయులైన బాధితులను తమవంతు ఆదుకొనుటలో లలిత గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ముందుంటుందన్నారు.

మహాధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రైతుల, కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 26వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు, సీపీఎం డివిజన్ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు కోరారు. శనివారం నియోజకవర్గంలో పలు గ్రామాల్లో మహాధర్నాను జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ డిమాండ్లను పరిష్కరించకుంటే ప్రజా ఉద్యమాలు తప్పవని, తమ డిమాండ్లను కలెక్టర్ల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసేందుకు మహాధర్నాను చేపట్టి నట్లు తెలిపారు. రైతులు పండించే పంటలకు మద్దతు ధర లేనందున ఏడాదికి రూ.3 లక్షల కోట్లు నష్టపోతున్నారని, స్వామినాథన్ రైతు కమిషన్ చేసిన సిఫారసు మేరకు ఉత్పత్తి వ్యయానికి 50శాతం కలిపి ఎమ్ఎస్పీ ప్రకటించాలన్నారు. ధరల పతనం, రుణభారాల వలన రైతు ఆత్మహత్యలు పాల్పడుతున్న నేపథ్యంలో ఒకసారి రైతు రుణ బకాయిలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు, వ్యవసాయ కార్మికులకు నెలకు పెన్షన్ రూ.పది వేలు ఇవ్వాలన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల చేసి, ప్రైవేట్ రంగ సంస్థలను కాపాడాలన్నారు. విద్యుత్ ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లను బిగించరాదన్నారు. ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచి, రోజు కూలి రూ.600 పెంచాలన్నారు.

అంగన్వాడీ కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర-అమరావతి: చావపాడులో శనివారం అంగన్వాడీ కేంద్రాన్ని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి టి.పాల్వత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సెంటర్లో నాణ్యమైన సరుకులు వినియోగిస్తున్నారా లేదా అని అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి సరుకుల నాణ్యతను పరిశీలించారు. అలాగే బాలబాలికలకు మంచి పోషక ఆహార పదార్థాలు అందించాలని అంగన్వాడి టీచర్లకు ఆదేశాలు జారీ చేశారు. చావపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన గోకులం షెడ్‌ను సందర్శించారు. అనంతరం గ్రామము లోని రోడ్లకు ఇరు వైపుల (అవెన్యూ ప్లాంటేషన్) చెట్లను నాటించి వాటికి ఫెన్సింగ్ వేసి ప్రతిరోజు నీటిని అందించాలని చావపాడు గ్రామంలోని ఫీల్డ్ అసిస్టెంట్ వారికి ఆదేశాలు జారీ చేశారు.

బాలికల వసతి గృహం ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర - వినుకొండ : బీఆర్ అంబేద్కర్ బాలికల వసతి గృహాన్ని శనివారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయ స్వామి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, చీఫ్ విప్ (వినుకొండ ఎమ్మెల్యే) జీవీ ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, నరసరావు పేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాస రావు పాల్గొన్నారు.

అనంతరం మంత్రి బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ సాంకేతిక విద్య అందించే ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలల్లో గురుకులాలను తీసుకొస్తామన్నారు. బాలికలు ఇంటర్ తోనే ఆగిపోకుండా డిగ్రీలో కూడా గురుకులాలను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. డీఎస్సీ ద్వారా సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలో 3000 మంది వరకూ ఉపాధ్యాయులను నియమించి గురుకులాల్లో విద్యా ప్రమాణాలు పెంచుతామన్నారు. కలెక్టర్ పి.అరుణ్ బాబు మాట్లాడుతూ రూ.6 కోట్ల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన వసతులను బాలికలు చక్కగా వినియోగించుకుని ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ గురుకులాల్లో పూర్తి స్థాయిలో బోధనా సిబ్బందిని నియమించాలని, బాల్య వివాహాలను నిరోధించేందుకు బాలికలకు ఉన్నత విద్యావకాశాలు పెంచాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఉత్సాహంగా గాన సంకీర్తన

విశాలాంధ్ర-తెనాలి : శ్రీ రుక్మిణి సమేత గోవర్ధన స్వామి దేవాలయము, శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో శనివారం శ్రీ హరినామ సంకీర్తన బృందం సంకీర్తన గానం నిర్వహించారు. పెరవలి వంశీకృష్ణ, అందె బాల చంద్రమౌళి, అందె రాజేశ్వరి, తన్మయి, మాదల నాగ అర్చన, రూపశ్రీ, కొత్తమాసు పుష్పలత, దంటు శర్వాణి, పువ్వాడ విష్ణుప్రియ, శ్రీపూజిత, వేమవరపు లక్ష్మీ నరసింహారావు, సాములూరి శివశంకరరాజు, టీవీఎన్ శాస్త్రి సంకీర్తనలలో పాల్గొన్నారు. శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు లక్ష్మీనారాయణ నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఖోఖో పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కారంపూడి : ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ పాఠశాల నందు నిర్వహిస్తున్న అంతర జిల్లాల రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలను మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పాల్గొన్న ఆయనకు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రఘు బాబు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బాలునాయక్, ఉపాధ్యాయులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. విద్యార్థినీ విద్యార్థులు ఆటలపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ క్రీడలు ఆడటం వలన

విద్యార్థులు మానసిక ఒత్తిడి నుండి బయట పడవచ్చన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో క్రీడల మీద ప్రత్యేకమైన చర్చ జరిగిందన్నారు. క్రీడాకారుల రిజర్వేషన్ రెండు శాతం నుండి మూడు శాతానికి పెంచామని తెలిపారు. నారా లోకేష్ విద్యాశాఖను తీసుకొని ఆ శాఖలో సమూలమైన మార్పులు తీసుకువచ్చారన్నారు. అండర్ 14 బాలబాలికల అంతర జిల్లాల రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలను ఘనంగా నిర్వహించిన నిర్వాహకులకు, పాఠశాల అధ్యాపక సిబ్బందికి, సహకరించిన గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ కార్యదర్శి బి స్వర్ణరాజు, స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎన్ సురేష్, రాష్ట్ర ఖో ఖో సహాయ కార్యదర్శి సీతారామిరెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా ఖో ఖో అధ్యక్షుడు భద్రారెడ్డి, కార్యదర్శి పుల్లయ్య, కేజీబీవీ జి సి డి ఓ రేవతి, ఎమ్ ఈ వో 1 శ్రీనివాసరెడ్డి, కూటమి నాయకులు పంగులూరి పుల్లయ్య, పంగులూరి అంజయ్య, బోల్నేడి శ్రీను, ఉన్నం లక్ష్మీ నారాయణ, సర్పంచ్ సరస్వతి భాయ్ బాలు నాయక్, చప్పిడి రాము, జనసేన పార్టీ సమన్వయకర్త బుసా రామాంజనేయులు, భారతీయ జనతా పార్టీ నాయకులు శెట్టి హనుమంతరావు, కర్ణ సైదారావు, గోళ్ళ సురేష్ యాదవ్, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ షేక్ మోదీన్ సా , కటికల బాలకృష్ణ, తండ మస్తాన్ జానీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీ నెరవేర్చాలి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అర్హులైన పేదలకు ఇవ్వాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో 22వ డివిజన్(శ్రీనివాస్‌రావుతోట)లో పేదలతో అర్జీలు పూర్తి చేయించారు. అనంతరం 68వ సచివాలయంలో సచివాలయ అడ్మిన్‌కు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి పసుమర్తి వెంకట జగన్నాథం, సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మాల్యాద్రి మాట్లాడుతూ

రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి 32 లక్షల మందికి పట్టణాలలో సెంటు, ఇంటి నిర్మాణానికి రూ. 1.80 లక్షలు ఇస్తామని చెప్పిన సమయంలో సీపీఐగా పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు ఇచ్చి సౌకర్యవంతమైన ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వివిధ రకాల ఆందోళనలు నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికల వాగ్దానంలో భాగంగా చంద్రబాబు నాయుడు పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు, ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారని, పట్టణాల్లో రెండు సెంట్లతో పాటు ఇసుక, ఇటుక, కంకర రేట్లు పెరిగిన కారణంగా రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఐగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా స్థానిక 17వ డివిజన్ 52వ సచివాలయం వద్ద పూర్తి చేసిన

అప్లికేషన్లు సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి ఆధ్వర్యంలో అడ్మిన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి విజయ్ కుమార్, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాసరావు, దేవరాజ్, భాగ్యలక్ష్మి, రోజా, శివమ్మ, కాదర్ బి, కాసిం తదితరులు పాల్గొన్నారు.

ఓట్లు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 81-విజయవాడ తూర్పు నియోజక వర్గ పరిధిలో జనవరి 25 నాటికి 18ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ, ఇప్పటి వరకు ఓటు హక్కు పొందని వారిని గుర్తించి ఓటు హక్కు నమోదుకు 23, 24న ప్రతి పోలింగ్ బూత్ వద్ద ఓటర్ల నమోదుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలింగ్ కేంద్రాల తనిఖీ నిమిత్తం రోజు ఉదయం 10 గంటలకు తూర్పు నియోజకవర్గంలోని మంటిస్సోరి డిగ్రీ మహిళా కళాశాల, పున్నమ్మతోట 141, 142, 143, 144 పోలింగ్ కేంద్రాలను చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ధ్యానచంద్ర, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, సబ్ కలెక్టర్ శనివారం ఆయా పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆ పోలింగ్ కేంద్రాలకు బూత్ లెవెల్ అధికారులకు అవసరమైన సూచనలు, సలహాలను జారి చేశారు. 18, 19 సంవత్సరాల యువతీ, యువకులను గుర్తించి వారికీ ఓటు హక్కు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి అయిన విజయవాడ సబ్ కలెక్టర్, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ అయిన వీఎంసీ ఏడీజే, తహసీల్దార్, తూర్పు మండలం సూపర్ వైజర్ల, డిప్యూటీ తహసీల్దార్, సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటా

విశాలాంధ్ర-మోపిదేవి : అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటామని నియోజకవర్గ యువనాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ అన్నారు. మోపిదేవి మండలం కోసూరువారిపాలెం గొల్లపాలెంలో ఇటీవల దేవనబోయిన వీర రాఘవులు ఇల్లు షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలిపోగా శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాదంలో కాలిపోయిన ఇంటిని పరిశీలించారు. బాధితులకు గ్రామీణ యువజన వికాస సమితి తరపున నూతన వస్త్రాలు, దుప్పట్లు అందచేశారు. జనసేన పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో రూ.13,200లు ఆర్థిక సహాయం, బియ్యం, కూరగాయలను వెంకట్రామ్ చేతులమీదుగా అందచేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోపిదేవి శాఖ తరపున వంట పాత్రలు, హైజినిక్ కిట్ అందచేశారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, పుషదపు రత్నగోపాల్, మండల ఉపాధ్యక్షులు భోగిరెడ్డి సాంబశివరావు, రెడ్ క్రాస్ మోపిదేవి శాఖ చైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు, వైస్ చైర్మన్ రిమ్మనపూడి సుబ్రహ్మణ్యం, కూటమి నాయకులు పాల్గొన్నారు.

డాక్టర్ లక్ష్మీకమలకు నివాళి

విశాలాంధ్ర-చల్లపల్లి: చల్లపల్లిలో శుక్రవారం కన్నుమూసిన సుప్రసిద్ధ వైద్యురాలు డాక్టర్ పింగళి లక్ష్మీకమల భౌతికకాయాన్ని పలువురు వైద్యులు, పురప్రముకులు సందర్శించి నివాళులు అర్పించారు. వైద్య ప్రముకులు డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతి, డాక్టర్ నల్లూరి రవీంద్రనాధ్, డాక్టర్ రాజ్యలక్ష్మి, డాక్టర్ సబ్బినేని భవానీప్రసాద్, డాక్టర్ నల్లపనేని కీర్తి, డాక్టర్ కె.చంద్రశేఖరరావు, డాక్టర్ సుధాకర్, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, విశ్రాంత ఈవోఆర్డీ దాసి సీతారామరాజు, ప్రముకులు ల్యాబ్ రవి, కోనేరు మారుతీప్రసాద్, పత్రి హనుమంతరావు, కోనేరు బలరాం, రాయపాటి రాధాకృష్ణ, కస్తూరి ప్రసాద్ తదితరులు లక్ష్మీకమల భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. భర్త డాక్టర్ మధుసూధనరావు, కుమారులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శరత్చంద్రలను పరామర్శించారు. లక్ష్మీకమల భౌతికకాయానికి అంతిమయాత్ర నిర్వహించగా, గౌరవ సూచకంగా డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్ వీడ్కోలు వాహనాన్ని స్వయంగా స్మశానవాటిక వరకు నడిపారు.

27న అంగలూరులో జిల్లా స్థాయి సాంప్రదాయ జానపద నృత్య పోటీలు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు : మండలంలోని అంగలూరు ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ నందు ఈ నెల 27 వ తేదీన ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు మరియు జూనియర్ కళాశాల విద్యార్థులు (12 సంవత్సరాల నుండి 18 సం?ల వయస్సు) జిల్లాస్థాయి బాలరంగీ సాంప్రదాయ జానపద నృత్య పోటీలు నిర్వహించనున్నారని అంగలూరు డైట్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలలో తప్పెట గుళ్ళు, కర్రసాము, చెంచుల వేట, ధింసా, జాలారి, బంజారా అంశాలలో పోటీలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. అలాగే 8వ తరగతి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులు పై వయో పరిమితిలో ఉన్న వారు పాల్గొనటానికి అర్హులని అన్నారు. నృత్య సమయం 10 నిముషములు మించరాదని, ఒక్కొక్క నృత్య సమూహంలో 10 నుండి 15 మంది విద్యారులు వరకు ఉండవచ్చునని తెలియజేసారు. ఆసక్తి గల విద్యార్థులు డైట్ లెక్చరర్ శ్రీమతి ఎస్. జయశ్రీ 8328214217 ఫోన్ ద్వారా తెలియచేయవలసినదిగా ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ తెలిపారు. అలాగే జిల్లా స్థాయి లో ఎంపిక అయిన వారు రాష్ట్ర స్థాయి పోటీలకు ఈ నెల 29న హాజరు కావల్సి ఉంటుందని తెలిపారు.

నేటి నుంచి స్కూల్ గేమ్స్ సేపక్ తక్రా రాష్ట్ర స్థాయి పోటీలు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఎన్ టి ఆర్ జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యం లో పటమట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో 68 వ స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి అండర్ 14 బాలబాలికల సెపక్ తక్రా చాంపియన్ షిప్ పోటీలు ఈనెల 24,25 తేదీల్లో నిర్వహిస్తున్నట్టు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు శనివారం తెలిపారు .పోటీల్లో 13 ఉమ్మడి జిల్లాల నుంచి సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు.పోటీలకు పటమట హై స్కూల్ ఆతిథ్య మిస్తుందని పోటీల కార్య నిర్వహణ కార్యదర్శి గా ఎస్.రమేష్ వ్యవహరిస్తారని తెలిపారు.ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తామని తెలిపారు.పోటీలను విజయవాడ తూర్పు శాసన సభ్యులు గద్దె రామ మోహన్ ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారని వివరించారు.పోటీలు లీగ్ కమ్ నాక్ అవుట్ పద్ధతిలో జరుగుతాయని తెలిపారు.

వ్యాసరచన పోటీల్లో జూనియర్ కళాశాల విద్యార్థిని కి ప్రథమ స్థానం

విశాలాంధ్ర-అవనిగడ్డ : సత్య సాయి 99వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో భాగంగా అవనిగడ్డలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని బండి నాగ సౌమ్య ప్రథమ స్థానం సాధించింది ఈ మేరకు శనివారం అవనిగడ్డలోని త్యాగరా జ స్వామి గాన మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి ప్రతినిధి జూనియర్ కళాశాల విశ్రాంతి ప్రిన్సిపాల్ సనక నాగమణి ఈశ్వరరావు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రేఖ రాణి అధ్యాపకులు నాగ మునేశ్వరరావును అభినందించా ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏ శ్రీనివాసరావు, తెలుగు అధ్యాపకులు సుబ్బారావు, డి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు

చిన్నతనం నుండి పఠనాన్ని అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-గన్నవరం : చిన్న నాటి నుంచే గ్రంథాలయాలకు రావాలనిమాజీ అధికారి కృపానందం అన్నారు. మండలంలోని పురుషోత్తపట్నం శాఖ గ్రంథాలయంలో పుస్తక పఠనంలో రాణించిన డి.సాత్విక్కు శనివారం మెమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా కృపానందం మాట్లాడుతూ చిన్నారులు పుస్తక పఠనాలు ౧ అలవరుచుకోవాలన్నారు. చదువుతో పాటు గ్రంథాలయాలకు వెళు తూ వాటి విలువలను తెలుసుకోవాలన్నారు. గ్రంథాలయాల్లో విలువైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం బుక్ రీడింగ్లో రాణించిన విద్యార్థి దొండపాటి సాత్విక్కు టోను గ్రంథాలయ అధికారి కృపానందం అందజేశారు. గుమ్మడి వెంకట్రామయ్య, కొణసాని నాగభూషణం, యలమంచిలి ప్రసాదరావు, రికార్డు అసిస్టెంట్ బాబూరావు తదితరులు పాల్గొన్నారు

లెనోవో సరికొత్త ట్యాబ్లెట్ విడుదల

విశాలాంధ్ర-విజయవాడ : లెనోవో కే11 టాబ్లెట్ అప్ గ్రేడెడ్ వెర్షన్ లెనోవో ట్యాబ్ కే11 (ఎన్ హాన్స్ డ్ ఎడిషన్)ను భారత్ లో విడుదల చేసింది. ఈ అత్యాధునిక వేరియంట్ సంస్థలు, నిపుణుల విభిన్న అవసరాలను తీర్చడానికి రూపొందింది. లెనోవో ఇండియా డైరెక్టర్, కేటగిరీ హెడ్ ఆశిష్ సిక్కా మాట్లాడుతూ, "అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల డిమాండ్లను దృష్టిలో ఉంచుకుని, కె 11 (ఎన్హాన్స్డ్ ఎడిషన్) టాబ్లెట్ నేటి సంస్థలు, నిపుణుల అవసరాలను తీర్చడానికి రూపొందింది. పనితీరు, మన్నిక, నిర్వహణ ఖచ్చితమైన మిశ్రమాన్ని అందిస్తుంది. 11 అంగుళాల ఎల్ సీడీ డిస్ ప్లే, 400 నిట్స్ బ్రైట్ నెస్, 1920ఇ1200 రిజల్యూషన్ తో అద్భుతమైన విజువల్స్ ను అందించారు. డాల్బీ అట్మాస్ తో మెరుగుపరచబడిన క్వాడ్ స్పీకర్లు ఇమ్మర్సివ్ సౌండ్ను అందిస్తాయి. మల్టీమీడియా, వ్యాపార ఉపయోగానికి అనువైనవి. మీడియాటెక్ హీలియో జీ88 ప్రాసెసర్, 8 జీబీ ర్యామ్, 128 జీబీ స్టోరేజ్ (1 టీబీ వరకు పెంచుకోవచ్చు) వంటి ప్రత్యేకతలున్నాయి. కేవలం 496 గ్రాముల బరువు, 7.15 ఎంఎం సన్నగా ఉండటం, వైఫై, బ్లూటూత్ 5.1, ఎల్టీఈ, ఫాస్ట్ ఛార్జింగ్ 7040 ఎంఏహెచ్ బ్యాటరీ వంటి ప్రత్యేకతలున్నాయి. లెనోవో ట్యాబ్ కె 11లూనా గ్రే కలర్లో రూ.22,999 ప్రారంభ ధరతో లభిస్తుంది. ఇది లెనోవో.కామ్లో కొనుగోలుకు అందుబాటులో ఉంది.

బహిరంగ సభకు ఆహ్వానం

విశాలాంధ్ర-అవనిగడ్డ : దేశ వ్యాప్త ఉద్యమంలో భాగంగా హిందువుల మనోభావాలను, సమస్యలను అర్థంచేసుకుని ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ లో 2025 జనవరి 5వ తేదీన హైందవ శంఖారావం భారీ బహిరంగ సభ నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభకు విశ్వ హిందు పరిషత్ ఉమ్మడికృష్ణాజిల్లా అధ్యక్షులు డాక్టర్ బొరగడ్డ శ్రీనాథ్ పిలుపు మేరకు హైందవ శంకరావం సంబందించిన కరపత్రాలను అవనిగడ్డ ప్రభుత్వ కాలేజ్ క్రీడా మైదానంలో విద్యార్థులకు విశ్రాంతి ఉద్యోగులకు కరపత్రాలు అందజేసారు. జిల్లా కార్యదర్శిలింగంబసవశంకరరావు తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మవార్యులు అన్నపరెడ్డి కృష్ణజిల్లా ప్రముఖ్ బచ్చు శ్రీహరి మోపిదేవి ఖండ అధ్యక్షులు అర్జ ఏడుకొండలు ప్రఖండ ప్రముఖులు కమ్మిలి సుబ్రమణ్యం విజయ కుమారు ఐ ఎస్ వి ప్రసాద్ విశ్రాంత ఉద్యోగులకు విద్యార్థులకు పలుగురికి కరపత్రాలు అందజేసారు.

బస్సులు ఏర్పాటు చేయాలని వినతి

విశాలాంధ్ర-మచిలీపట్నం : గుడివాడ నుంచి మచిలీపట్నం, మచిలీపట్నం నుంచి గుడివాడకు రాత్రి వేళలో ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణకు శనివారం బీ.సీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం వినతిపత్రం సమర్పించారు. అనంతరం సుబ్రమణ్యం పాత్రికేయులతో మాట్లాడుతూ రాత్రి ఆరు గంటల తర్వాత గుడివాడ నుంచి మచిలీపట్నం కు ఆర్టీసీ బస్ సర్వీస్ లేకపోవడంతో, ఏలూరు, నూజివీడు, భద్రాచలం నుంచి వచ్చే రద్దీతో కూడిన బస్సులలో ప్రయాణం చేయలేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అదేవిధంగా మచిలీపట్నం నుంచి గుడివాడకు రాత్రి 7:30 గంటల తర్వాత బస్ సర్వీస్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. దీంతో రాత్రి వేళలో ప్రయాణికుల ఆటో ప్రయాణం చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. రాత్రి 9 గంటల వరకు గుడివాడ డిపో నుంచి మచిలీపట్నంకు, మచిలీపట్నం డిపో నుంచి గుడివాడకు బస్సులను ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని ఆర్టీసీ చైర్మన్ ను కోరమన్నారు. చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన అన్నారు. జన్ను గోవిందు, బెల్లంకొండ రవి, నిక్కు రాధాకృష్ణ, భోగి రెడ్డి సుభాని, నిల పాల దుర్గ,ఎం.గోపి,నారే పాలెం నాని, చోడవరపు సుబ్రహ్మణ్యం, అమీన్, పడమట కోటేశ్వరరావు తదితర బీ.సీ నాయకులు వినతి పత్రం అందజేశారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

విశాలాంధ్ర-తిరువూరు : పట్టణ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో చదువుతున్న 10 మంది విద్యార్థినులు రాజుపేట హాస్టల్‌లో ఉంటూ రోజు కాలేజీకి నడుచుకుంటూ వస్తున్నారు. 10 రోజుల క్రితం శాసన సభ్యులు డిగ్రీ కాలేజీ నూతన భవన నిర్మాణ శంకు స్థాపనకు రాగా విద్యార్థినులు రోజు రానుపోను 6 కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వెళ్ళాల్సి వస్తుందని ఎమ్మెల్యేకు చెప్పడంతో వారి సమస్య 10 రోజులలో సైకిల్స్ ఇస్తామని మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం శనివారం ఆ 10 మంది విద్యార్థినులకు తన సొంత ఖర్చులతో సైకిల్స్ అందచేసిన శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు. ఈ సందర్భంగా విద్యార్థినులు శాసన సభ్యుడికి కృతజ్ఞతలు తెలిపారు.

శ్రవణపేయం గాత్ర, వాద్య సంగీతం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి శనివారం సాయంత్రం దుర్గాపురం భాగవతుల హైట్స్ ప్రాంగణంలో వయోలిన్ ద్వయ, వేణుగాన ద్వయ, గాత్ర సంగీత కచేరీలు శ్రవణపేయంగా సాగాయి. తుమ్మలూరు సంపత్ కుమార్, సంకీర్త్ కుమార్‌ల వయోలిన్ ద్వయ వాద్య కచేరి శ్రవణానందం చేసింది. రెండవ కచేరి సోలాపురపు వనమాలి, మాధవల వేణుగాన ద్వయ హృద్యంగా సాగింది. మూడవ కచేరి చివుకుల నాగసాయి త్రిష్యగాత్ర సంగీత కచేరి సంగీత మాధుర్యాన్ని పంచింది. సమితి ప్రధాన కార్యదర్శి సివి రావు పర్యవేక్షించగా శాస్త్రీయ సంగీత పరిరక్షణ ధ్యేయంగా ఏమీ ఆశించని సంగీత సేవా తత్పరుడు, ప్రసిద్ధ గాత్ర సంగీత విద్వాంసులు మోదుమూడి సుధాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి యువ కళాకారులను అభినందిస్తూ ఉజ్వల భవిష్యత్తు కలిగిన వారిని ప్రోత్సహించటం ఎంతో అవసరమన్నారు.

డిటిఎఫ్ బలోపేతానికి పర్యటన: రావెళ్ల

విశాలాంధ్ర-పెదపారుపూడి: డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) బలోపేతానికి జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలోని ఉపాధ్యాయులతో మాటామంతి మాట్లాడటం జరిగిందని డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రావెళ్ల వరుణ కుమార్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు, సామాహిక సమస్యలను సేకరించి జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కారం చేయుటకు కృషిచేయటం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో ఉన్న ప్రధాన సమస్యలు 117 జీవో రద్దు, సిపిఎస్ రద్దు, తదితర సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రస్థాయిలో కృషి చేయ దం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా శాఖ అధ్యక్షుడు కుంపటి రాజేంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కే సల్మాన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు రుణాలు

విశాలాంధ్ర - గుడివాడ : చిరు వ్యాపారులు ప్రధాని స్వనిధి రుణాలు తీసుకుని వ్యాపారాన్ని పెంచుకోవాలని మెప్మా సియంయం బసవేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక బేతవోలులోని పెద్దపేటలో చిరువ్యాపారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మెప్మా సియంయం బసవేశ్వరరావు మాట్లాడుతూ పట్టణంలోని చిరువ్యాపారుల అభివృద్ధి కోసం పి.ఎం స్వనిధి రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ రుణాలు మొదటి విడత 10వేలు, రెండో విడత 20వేలు, మూడో విడత 50వేలు రుణాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ రుణాల ద్వారా వ్యాపారస్తులు వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. పిఎం స్వనిధి పథకం ద్వారా లబ్ధి పొందిన వారికి ఎనిమిది రకాల స్కీమ్స్ కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఇండియన్ బ్యాంకు మేనేజర్ డి పృథ్వీరాజ్ ,బిసిడిఎస్ ఏసిడిపిఓ ఎం.పద్మాగారు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వి.ఎన్. బిందు, ఏఎన్ఎం శైలజ,డిజిటల్ కో-ఆర్డినేటర్ విజయభాస్కర్, మెప్మా సిఓలు, ఆర్.పిలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతి సాధించాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పేదరికాన్ని జయించటంతో పాటు విద్యార్థులు దాతల సాయంతో ఉన్నతి సాధించాలని, తద్వారా చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఎస్ఆర్ఆర్ వి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ కార్యదర్శి మాజేటి సతీష్, ఎస్‌కెపివి హిందూ హై స్కూల్స్ కమిటీ జనరల్ బాడీ సభ్యులు వంకదారు వాసుదేవరావు చెప్పారు. ఇటీవల బుడమేరు వరదల కారణంగా నష్టపోయిన హిందూ హై స్కూల్ విద్యార్థులకు వారు రెండు వేల నోట్ బుక్స్ ను శనివారం పంపిణీ చేశారు. పాఠశాల కార్యదర్శి కేవల్వి మోహనరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తొలుత నోట్ బుక్స్ పంపిణీ చేసి వందమంది విద్యార్థులకు రానున్న పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు నియమబద్ధ ప్రణాళికను అందజేశారు. గత ఏడాది పది పరీక్షల్లో స్కూలు ప్రథమ స్థాయిలో నిలిచిన లావణ్య కు ఇంటర్మీడియట్ ఫీజు నిమిత్తం రూ.పదివేల కేవల్వి మోహనరావు అందజేశారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు కంచర్ల శ్రీనివాస రావు, ఉపాధ్యాయుల ప్రతినిధి బి బ్రహ్మేశ్వర రావు, సీనియర్ ఉపాధ్యా యులు జే ఆనందకుమార్, కే శ్రీనివాస్, డాక్టర్ ఎస్ వెంకటేశ్వరరావు, చెక్కా జితేంద్ర వెంకటరమణ కుమార్, ఎస్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జాతీయ ఫార్మసీ వారోత్సవాలు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక గుడ్లవల్లేరులోని వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ కళాశాలలో ఇండియన్ ఫార్మసిటికల్ అసోసియేషన్ గుడ్లవల్లేరు శాఖ ఆధ్వర్యంలో 17 నుండి 23 వరకు ఫార్మసీ వారోత్స వాలు నిర్వహించారు. ఈ సంవత్సరం ఆరోగ్యం మరియు ఫార్మసీ గురించి ఆలోచించడం అనే అంశాలు అంశంపై వారోత్సవాలను నిర్వహించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో 17న గ్రామంలోని పలు కుటుంబాలను సందర్శించి వారికి శారీరక వ్యాయామం మరియు ఆరోగ్య సంరక్షణపై ప్రాథమిక సమాచారాన్ని పొందుపరిచిన కరపత్రాలను ఉచితంగా పంపిణీ చేశారు. 18న ఫార్మసీ సేవలు మీకు చేరువలో అనే డిజిటల్ ఆరోగ్య టూల్స్ పై రైల్వే స్టేషన్లు బస్ స్టేషన్లు మరియు స్థానిక దుకాణాలు ప్రజల సంచరించే ప్రదేశాలలో ఫార్మసీ సేవలపై పోస్టర్స్ ప్రదర్శించారు. 19న సృజనసిల్పం అనే కథనంతో ఎఫ్ఎం రేడియోచానల్లో ఆరోగ్య మరియు ఫార్మసీకి సంబంధించిన పోర్ట్ కాస్ట్ ప్రసారంలో అధ్యాపక మరియు విద్యార్థులు వివిధ ఆరోగ్య అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే మిగతా తేదీలో వివిధ కార్యక్రమంలు నిర్వహించారు. శనివారం గుడ్లవల్లేరులో వీధి నాటకం, సాంస్కృతిక ప్రదర్శన ద్వారా ప్రజలకు ఆరోగ్య శైలి మరియు మద్యం ధూమపానం వంటి దురలవాటులను దూరం చేయాల్సిన అవసరాన్ని బాధ్యతను తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ తో పాటు ఐపీఏ గుడ్లవల్లేరు శాఖ ప్రెసిడెంట్ డాక్టర్ పి రవిశ, వైస్ ప్రెసిడెంట్ కే పరిమళ, సెక్రటరీ డాక్టర్ ఏ సాయి ధాత్రి , సభ్యులు ఎస్కే నాగుల్ మీ రావాలి, ఎన్ఎస్ఎస్ ప్రతినిధి వివిఎల్ వినోద్ కుమార్, ఇండియన్ ఫార్మసిటికల్ అసోసియేషన్ స్టూడెంట్స్ ఫోరం విద్యార్థులు పాల్గొన్నారు.

27న మినీ సబ్ జూనియర్స్ అండర్ -12 రగ్బీ జట్ల ఎంపిక

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్: ఉమ్మడి కృష్ణా జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27న మినీ సబ్ జూనియర్స్, (అండర్ -12)బాల బాలికల జిల్లా రగ్బీ జట్ల ఎంపికలు నున్న జిల్లా పరిషత్ హైస్కూలులో నిర్వహి స్తున్నట్లు జిల్లా రగ్బీ అసోసియేషన్ కార్యదర్శి ఎన్.చంద్రకళ శుక్రవారం తెలిపారు. ఎంపి కల్లో పాల్గొనే బాలబాలికలు జనవరి1-2012 నుంచి డిసెంబరు 31-2014 మధ్య జన్మిం చిన వారై ఉండాలని తెలిపారు. బాలబాలికలు 27 ఉదయం 9గంటలకు హాజరు కావాలని తెలిపారు. ఎంపికైన జట్లు డిసెంబర్ 1 తేదీ నుంచి కావాలిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గన్నవరం : తల్లి ఒక వరం దత్తత మార్గమని చైల్డ్ ప్రొడక్షన్ ఆఫీసర్ ఆఫీసర్ ప్రశాంతి అన్నారు. గన్నవరం మండలం గొల్లపల్లి జడ్పీ హైస్కూల్‌లో చైల్డ్ రైట్స్ ప్రొడక్షన్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథ పిల్లలను దత్తత తీసుకోవడం వల్ల మాతృత్వం సమ్మకారం ప్రేమ వాత్సల్యం పొందవచ్చని సూచించారు. దత్తత తీసుకునేవారు చట్ట పరంగా తీసుకో వాలని సూచించారు. కిశోర్ బాల సంక్షేమం, బాల్య వివాహాలు నేరం అన్నారు. ఈ కార్యక్ర మంలో అంగనవాడీ సూపర్వైజర్ నాగ పద్మా వతి చైల్డ్ రైట్స్ ప్రొడక్షన్ ఆఫీసర్ ప్రశాంతి సోషల్ వర్కర్ జి ప్రేమ లత చైల్డ్ హెల్ప్ లైన్ ప్రవీణ్ ఆశ వర్కర్లు విద్యార్థిని విద్యార్థులు హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు.

టాల్కమ్ పౌడర్‌ను తిరిగి తెచ్చిన యార్డ్లీ లండన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): 254 ఏళ్ల పురాతన సువాసన, వ్యక్తిగత సంరక్షణ బ్రాండ్ యార్డ్లీ లండన్, ఇప్పుడు తన సిగ్నేచర్ పెర్ఫ్యూమ్డ్ బ్యూటీ టాల్క్ రేంజ్‌ని తిరిగి అందుబాటులోకి తీసుకు వచ్చామని ప్రకటించింది. సొగసైన, సమకాలీన డిజైన్‌తో, ఈ కలెక్షన్ నేటి ఆధునిక, ముందంజలో ఉన్న మహిళలను ఆకర్షించేలా రూపొందించగా, ఇది కాలాతీతంగా యార్డ్లీ సొగసును, నాణ్యతను కొనసాగిస్తుంది. దక్షిణ భారత సినిమాలలో తన ముగ్ధతతో గుర్తింపు దక్కించుకున్న కల్యాణి ప్రియదర్శన్ యార్డ్లీ టాల్క్ శ్రేణికి కొత్త రూపంగా తెరముందుకు వస్తున్నారు. తాజా టీవీసీలో, కళ్యాణి స్టెప్ అప్ ఆలోచనను ఉదహరిస్తూ, టాల్క్ తన విశ్వాసాన్ని, దినచర్యను ఎలా మార్చుతుందో తెలియజేసింది.

శివప్రసాద్ ఆధ్వర్యంలో బొమ్మసాని జన్మదినం



విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : సీనియర్ నాయకులు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు జన్మదిన వేడుకలు శనివారం జనసేన నాయకులు లింగం శివప్రసాద్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సితార సెంటర్లో ఏర్పాటుచేసిన జన్మదిన కార్యక్రమంలో బొమ్మసాని సుబ్బారావు పాల్గొని కేక్ కట్ చేసి మహిళలకు చీరలు, పండ్లు, సీట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బొమ్మసాని సుబ్బారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అందరం కలిసికట్టుగా పార్టీల కతీతంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల వరదలు వచ్చిన నేపథ్యంలో పశ్చిమ ఎమ్మెల్యే సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో లింగం శివప్రసాద్ సారధ్యంలో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు తెలిపారు. తన పుట్టిన రోజు వేడుకలను ఎంతో ఆర్భాటంగా నిర్వహించిన లింగం శివప్రసాద్, ఆయన మిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మద్ది శివ, ఎస్. జోషి కిరణ్, తంగా రవికుమార్, ఎస్. దుర్గారావు, టి. సతీష్ పలువురు జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.